

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 17 | జూన్ | 2025 | పేజీలు : 20


## వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం

## వ్యాయామం శక్తిని పెంచుతుంది

దశల వారిగా ప్రతి పేదవాడికి

ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత మాది

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



6 లో

## పేదవారి ఆత్మగౌరవ ప్రతీక

## సొంత ఇల్లు

మంత్రి కొండా సురేఖ

6 లో



# లాభ సాటి పంటల సాగు పై

# రైతులు దృష్టి సారించాలి

- 9 రోజులలో రైతులకు 9 వేల కోట్లు ఇవ్వాలని నిర్ణయించాం
- గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితికి తీసుకువచ్చారు
- ప్రజా ప్రభుత్వంలో వరి పండించడంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను దాటిన తెలంగాణ
- ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారు
- నేడు ప్రజా ప్రభుత్వం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుంది
- 70 లక్షల 11 వేల మంది రైతులకు డబ్బులు బదిలీ చేస్తాం
- రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు
- రైతుల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కి ప్రణాళికలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, రైతులు ప్రజా ప్రతినిధులు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 16, మేజర్ న్యూస్ : లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి, రైతులతో కలిసి జిల్లా కలెక్టర్లు మిగతా 2లో..








## నేడు భూపాలపల్లిలో

## ఉపముఖ్యమంత్రి భట్టి పర్యటన

పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్న ఉపముఖ్యమంత్రి

మంజూరు నగర్ లో భారీ బహిరంగ సభ

జిల్లా అభివృద్ధిపై అధికారులతో సమీక్ష

పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే గండ్ర కలెక్టర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 16 మేజర్ న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నారుఈ సందర్భంగా సోమవారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు రేగొండ మండలం చెన్నాపూర్, భూపాలపల్లి మంజూరు నగర్ లో ఏర్పాట్లను మిగతా 7లో..




# లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలి



మొదటి పేజీ తరువాయి..

డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, అద్వైత్ కుమార్ సింగ్, రిజ్వాన్ బాషా షేక్, రాహుల్ శర్మ, టీవీస్ దివాకర, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, రైతులు వేదిక నుంచి హాజరైనారు. ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. ॥సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా



ప్రతినిధిగా రాణించలేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే మిగిలిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వరి పండించడంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు. రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ లేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడి దారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ



ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏ.ఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు తప్పుతుందని, భూసారం పెరుగుతుందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు. రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ, ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు . సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్ప నిసరిగా రావాలని, జొన్న రొట్టె





తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్లు, రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని



అన్నారు.

రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.

గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు.ఉచిత విద్యుత్తు ,నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు.

**సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ**

దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు.



# ములుగు డీఈవో కార్యాలయంలో ఏసీబీ దాడి

### డీఈఓ ఫాణిని, జూనియర్ అసిస్టెంట్ లను అదుపులోకి తీసుకున్న ఎసీబీ అధికారులు.... 20వేలు స్వాదీనం

### జిల్లాలో వరుస ఎసీబీ దాడులతో బెంబేలెత్తుతున్న అధికారులు

### హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 16 ( మేజర్ న్యూస్) : విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి ప్రయోజకులను చేయాల్సిన ఉన్నత స్థానంలో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కక్కుర్తి పనులకు జిల్లా విద్యాశాఖకు కలంకాన్ని తెచ్చిపెట్టింది. నేరుగా జిల్లా విద్యాశాఖ అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడిన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించింది. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం ఇద్దరు అధికారులు 20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. పక్కా ప్రణాళిక ప్రకారం ఎసిబి అధికారులు దాడి నిర్వహించారు. ఎసిబి డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం ముల ుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు గత సంవత్సరం ఫిబ్రవరిలో రోడ్డు ప్రమాదానికి గురై అక్టోబర్ నెల వరకు సిక్ లో ఉన్నడాని తెలిపారు. ఆనంతరం తన జాయినింగ్ కోసం లక్ష్మీపురం ప్రధానోపాద్యాయున్ని సంప్రదించగా మూడు నెలలు గడిచినందున రీజైనింగ్ కోసం డీఈఓ కార్యాలయం నుండి ఆర్డర్ కాఫీ తీసుకురావాలని సూచించారు. కాగా సదరు ఉపాద్యాయుడు డీఈఓ కార్యాలయంలో రిపోర్ట్ చేయగా తనకు 20 వేల రూపాయలు లంచంగా ఇస్తేనే రీజాయినింగ్ ఆర్డర్ ఇస్తానని డీఈఓ డిమాండ్ చేశారని, ఆర్డర్ ప్రిపేర్ చేసేందుకు డీఈఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ దిలీప్ 5వేలు డిమాండ్ చేశారని తెలిపారు. 2024 అక్టోబర్ నుండి పలు మార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా కూడా తనకు ఆర్డర్ ఇవ్వలేదు. మళ్లీ 2025 జూన్ 12న కార్యాలయానికి రాగా డీఈఓ కార్యాలయ అధికారులు డబ్బులు ఇస్తేనే ఆర్డర్ ఇస్తామని కరాఖండీగా చెప్పగా తాను అంత డబ్బులు




ఇవ్వలేనని బ్రతిమిలాడగా 5వేలు తగ్గించి ఇవ్వాలన్నారు. వారికి డబ్బులు ఇవ్వడం ఇష్టంలేని ఉపాధ్యాయుడు వరంగల్ ఎసిబి కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. సోమవారం డీఈఓ కార్యాయలంలో ఏసీబీ ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయుడు డబ్బులు ఇస్తుండగా డీఈఓ ఫాణిని, సీనియర్ అసిస్టెంట్ దిలీప్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి దగ్గర నుండి నగదును రికవరీ చేశామని తెలిపారు. సదరు ఉపాధ్యాయుని ఫైల్ చెక్ మూమెంట్ చేయగా ఫిబ్రవరిలోనే అతని జాయినింగ్ ఆర్డర్ ప్రిపేర్ చేసి, డబ్బుల కోసమే అతని జాయినింగ్ ఆర్డర్ ఆపారని స్పష్టమవుతోందని తెలిపారు. అదుపులోకి తీసుకున్న డీఈఓ ఫాణిని, దిలీప్ లను వరంగల్ ఎసిబి కోర్టులో హాజరు పరుచనున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం అడిగినట్లయితే ఎసిబి టోల్ ఫ్రీ నెం.1064కు కాల్ చేయాలని ఎసిబి డీఎస్పీ



సాంబయ్య సూచించారు. ఈ దాడిలో ఎసిబి అధికారులు ఎస్. రాజు, ఎల్. రాజులతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

### మొన్న జెడ్పీకార్యాలయంలో నేడు డీఈఓ కార్యాలయంలో

తెలంగాణ రాష్ట్రఅవతరణ అనంతరం పోరాటాలతో ఏర్పడిన ములుగు జిల్లాలో పాలన సౌలభ్యం ఉంటుందనుకున్న ప్రజలు లంచాధికారులతో విసిగిపోయి ఏసిబి అధికారులను ఆశ్రయిస్తున్నారు. గడిచిన నెల రోజుల్లో రెండు ఎసీబీ దాడులే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తోంది. మొన్న జెడ్పీ కార్యాలయంలో కింది స్థాయి అధికారి వేతన చెల్లింపుకోసం సూపరింటెండెంట్, సెక్షన్ ఆఫీసర్ లు 60వేలు డిమాండ్ చేయగా ఎసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. నెల రోజులు గడువక ముందే డీఈఓ కార్యాలయంలో ఎసీబీ దాడులు జరుగడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. సొంత శాఖలకు చెందిన ఉన్నతాధికారులే ఉద్యోగులను లంచాల కోసం వేదిస్తున్నారనే విషయం జిల్లాలో బహిర్గతమవుతోంది. అవినీతి అధికారుల భరతం పడుతున్న ఎసీబీ చర్యలను ప్రజలు అభినందిస్తున్నారు. అన్నిశాఖల్లో ఉన్న అవినీతి అధికారులపై కూడా ఏసీబీ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కాగా మిగతా శాఖల్లో పనిచేస్తున్న అధికారులు ఎసీబీ వరుసదాడులతో బెంబేలెత్తుతున్నారు.



## విద్యార్థులకు పండ్లు,స్వీట్స్ పంపిణీ

వరంగల్ జూన్ 16 మేజర్ న్యూస్ (సూర్య)ప్రముఖ విద్యావేత్త,సామాజిక కార్యకర్త శంభునిపేటకు చెందిన కందగట్ల ప్రకాష్ తన సోదరుడు కందగట్ల రమేష్ జ్ఞాపకార్థం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శంభునిపేటలో సుమారు 200 మంది విద్యార్థులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ ,ఉపాధ్యాయులు నవీన్, రఘు, సిద్ధేశ్వర్,వివేక్, వెంకటేశ్వర్లు, మమత, పవిత్ర,సరిత తదితరులు పాల్గొన్నారు.పాఠశాలకు కావలసిన విద్య ఉపకరణాలను సామాజిక కార్యకర్తల ద్వారా అందజేయడా నికి సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా కందగట్ల ప్రకాష్ పేర్కొన్నారు.

## కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



గీసుగొండ జూన్ 16 మేజర్ న్యూస్ (సూర్య)గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఉచితం గా పాఠ్యపుస్తకాలను కళాశాల ప్రిన్సిపాల్ చందా రమణాకర్ అందచేశారు. అనంతరం అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా గీసుగొండ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల హెడ్మాస్టర్ జీ. విటోబా ను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చందా రమణాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులను తమ కళాశాలకు పంపించవలసిందిగా కోరారు.కార్యక్రమంలో అధ్యాపక బృందం పి ప్రసాద్,పి వెంకటనారాయణ,ఎస్ చందన,పి.సురేందర్ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి చెరువు కట్ట నిర్మాణం దోహదపడుతుంది

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల

### చెరువుకట్ట నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన యాదవ రెడ్డి

నెల్లికుదురు జూన్ 16 మేజర్ న్యూస్(సూర్య) చెరువు కట్ట నిర్మాణంచేయడం తో గ్రామప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా పనులు సకాలంలో జరుగుతాయనిబ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు యాదవ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని పార్వతమ్మ గూడెంగ్రామబంధం చెరువు కట్ట నిర్మాణ పనులనుబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి కొబ్బరికాయ కొట్టిశంకు స్థాపన పనులను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతుల రాకపోకలకుఅంతరాయం లేకుండా గ్రామ అభివృద్ధికి దోహదపడుతుం దనిఅన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండలసీనియర్ నాయకులు నాయిని శ్రీపాల్ రెడ్డి,మాజీ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ నిదాన పెల్లి ప్రవీణ్,మాజీవార్డ్ సభ్యులు తోటయాకన్న, మండల అధికార ప్రతినిధి మట్ట వెంకట్ రెడ్డి,పెరుమాండ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నాయిని, కుడా చైర్మన్ ఇనగాల

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య,హనుమకొండ జిల్లా పాలనాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ స్నేహ శబరీష్ ను సోమవారం వరంగల్ వెస్ట్ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి లు కలెక్టర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను జ్ఞాపికను అందజేశారు.

## క్లాస్ మెంట్ కుటుంబానికి ఆర్థిక సహాయం



పరకాల(రంగాపురం), జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య: తమతో పాటు కలిసి చదువుకున్న మిత్రునికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. మొగుళ్ళపెల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి 2005వ సంవత్సరంలో 10వ తరగతి బ్యాచ్ కు చెందిన అచ్చ మహేందర్ తండ్రి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అచ్చమహేందర్ తో చదువుకున్న స్నేహితులు తమ మిత్రుడికి 20వేల రూపాయల నగదును ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. తమతో చదువుకున్న మిత్రుడు తండ్రి మృతి చెందడంతో ఆర్థిక సహాయం అందించి తోడుగా నిలిచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైనాల మహేందర్, బల్తా రాజు, ముస్కా రాజ్ కుమార్, నామని కృష్ణమోహన్, కత్తి రాజు, మ్యాదరి రాజేందర్, పావుశెట్టి అశోక్, రత్న చిరంజీవి, బొడ్డుపల్లి సతీష్, అచ్చ రాజయ్య, గాలి సుధాకర్, కో డిమాల శ్రీనివాస్, మంగళంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా బడి బాట ప్రేరణ వీడియో సాంగ్ ఆవిష్కరణ





జనగామ అర్బన్, జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత, నాణ్యమైన విద్య , విద్యార్థుల నమోదు పెంచుటకు, విద్యా ప్రాముఖ్యతలను కళ్లకు కట్టినట్లు 'చిన్నా, కన్నా మీకు చదువేరా మిన్నా ' అంటూ రవీందర్ అల్లూరి రాసిన బడి బాట ప్రేరణ సాంగ్ రవీందర్ , వసంత , జ్యోతి యువన గానం చేసిన వీడియోగా చిత్రీకరించిన వీడియో సాంగ్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లు ఆవిష్కరించారు . కార్యక్రమంలో డీఈవో భోజయ్య, రవీందర్ ఓబుల్ కేశ్వాపూర్, వసంత, జ్యోతి, పెంబర్తి బేబీలను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఓబుల్ కేశ్వాపూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి , ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, లింగం, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## కౌన్సిల్ హాల్ ను అందుబాటులోకి తీసుకురండి

### నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి కౌన్సిల్ హాల్ పనుల పురోగతి పరిశీలన

వరంగల్ టౌన్, జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య: కౌన్సిల్ హాల్ పనులను వేగవంతం గా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి కొనసాగుతున్న కౌన్సిల్ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ఇప్పటికే కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులు తుది దశకు చేరుకున్నాయని, కౌన్సిల్ హాల్ నవీకరణ పనులను పూర్తి చేసి వారం లోగా అందుబాటు లోకి తీసుకురావాలని ఆదే శించారు. కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేయనున్న సీటింగ్ లను పరిశీలించారు. కార్యక్రమం లో ఈ ఈ లు రవికు మార్, మాధవి లత, డి ఈ రాజ్ కుమార్ ,కార్తీక్ రెడ్డి, ఏ ఈ లు రాగి శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడంలో జిల్లాను ముందు వరసలో ఉంచుదాం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య: అధికారులందరి సమష్టి కృషితో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడంలో జిల్లాను ముందు వరసలో ఉంచుదామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్ గా డాక్టర్ సత్య శారద బాధ్యతలు చేపట్టి సోమవారానికి విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు జిల్లా అధికారులు, కలెక్టరేట్, వివిధ శాఖల ఉద్యోగులు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో అధికారుల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించి జిల్లాను ముందు వరుసలో ఉంచడం లో కృషి చేశామన్నారు. జిల్లాలో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే, విమానాశ్రయం, నర్సంపేట జిల్లా ఆసుపత్రి తరతర ప్రతిష్టాత్మక కార్యక్రమాలను శ్రీకారం చుట్టి సునాయాసంగా తుది దశకు తీసుకురావడం జరిగిందన్నారు. భవిష్యత్తు లో ఇదే స్ఫూర్తితో అధికారులు పని చేయాలన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన మెలకువలు, త్రికరణ శుద్ధి, ఏకాగ్రత, ప్రతి పనిలోనూ నిర్దిష్టంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడంలో కలెక్టర్ కనబడిచిన ప్రతిభ కారణంగానే జిల్లా అభివృద్ధి పథంలో వెళుతున్నదని అన్నారు. డిఆర్ఓ విజయలక్ష్మి,,టీజీవో ప్రెసిడెంట్ జెడ్పి సీఈఓ రాంరెడ్డి, జనరల్ సెక్రెటరీ ఫణి కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్, డి ఏ ఓ అనురాధ వైస్ ప్రెసిడెంట్ డి సి ఓ నీరజ, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు కలెక్టర్ కు అభినందలు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### ప్రజావాణి ఫిర్యాదులు 63

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 16 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ





ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 63 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 17, ఉపాధి కల్పనకు 6, పెన్షన్ 1, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 16, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారీ లతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఎలేంద్ర తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.గార్ల మండలం చిన్నకిష్టాపురం గ్రామానికి చెందిన జ్యోతి తనకు ఉండడానికి ఇల్లు లేదని తనకు ఉన్న ఇంటి స్థలంలో గ్రీన్ మ్యాట్ వేసుకొని ఉంటున్నాని తనకు ఇంతకుముందే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని ఆన్ లైన్ లో చూపిస్తుందని నాకు ఎటువంటి మంజూరు కాలేదని దయచేసి నా పరిస్థితిని అర్థం చేసుకొని నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. నెల్లికుదురు మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన బండారి ఉప్పలయ్య మరికొంత మంది రైతులు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు చెరువు గండ్లు పది తూము దగ్గరలో ఉన్న మత్తడి పూర్తిగా తెగిపోవడంతో దాని క్రింద ఉన్న మా పొలాలలో ఇసుక





మేటలు ఏర్పడ్డాయి. ఇంతకు ముందు ఎన్ని మార్లు దరఖాస్తులు ఇచ్చినా ఫలితం లేదని, ఇప్పటికైనా అట్టి ఇసుక మేటలు తొలగించి మత్తడి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.మహబూబాబాద్ మండలం ఆమన్ గల్ గ్రామ శివారు గుండాలగడ్డ తండా వాసులు తాము తండా లో మంచినీటి కోసం ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసుకున్న చేతి పంపును, డ్రైనేజీని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ఇంటినిర్మాణం చేపట్టి తండా వాసులకు ఇబ్బందులు కలగచేస్తున్నారని, దాని వల్ల తండా వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయని చేతిపంపు, డ్రైనేజీ యదాస్థితి లో కల్పించి ప్రజల భాదలు తొలగించాలని కోరారు.ఈ విధంగా ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబందించి 97 దరఖాస్తులను వివిధ శాఖ అధికారులకు తగు చర్యలకై ఆదేశించారు.ఈ ప్రజావాణి లో డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, డి.పి.ఓ హరిప్రసాద్, డి.హెచ్.ఓ మరియన్న, బి.సి సంక్షేమ అధికారి నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, మైనారిటీ అధికారి శ్రీనివాస రావు, ఎంప్లాయ్ మెంట్ అధికారి రజిత, ఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, డి.ఈ.ఓ డాక్టర్ ఎ.రవీందర్,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్, ఇతర జిల్లా అధికారులు, మండల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జడ్పీ సీఈఓ రామి రెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, హౌజింగ్ పిడి గణపతిలతో కలసి ప్రజావాణి వినతులు స్వీకరించారు. నేటి ప్రజావాణిలో వివిధ రకాల సమస్యల సంబంధించిన 127 దరఖాస్తులను స్వీకరించారు.ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలను పరిష్కరించాలని, సమస్య పరిష్కరించలేని సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వాటిని దరఖాస్తుదారునికి అర్థం అయ్యేలా చెప్పాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు నిర్వహించిన గ్రీవెన్స్ లో స్వీకరించిన మొత్తం 11,221 దరఖాస్తులలో 10,349 దరఖాస్తులు పరిష్కరించగా 872 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిపిఓ కల్పన, డిఎంహెచ్ఓ సాంబశివరావు, డీఈవో జ్ఞానేశ్వర్ జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా వాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని స్నేహ శబరీష్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులు ప్రజల నుండి అర్జీలను స్వీకరిం చారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత





శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, పోలీస్, సాగు నీటి పారుదల, ఆర్ అండ్ బి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, వ్యవసాయ శాఖ, మైన్స్, కోశాధికారి, తదితర శాఖలకు సంబంధించి 145 అర్జీలను ప్రజలు అందించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్లు సెలక్షన్

## తొర్రూరు మండల ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య



తొర్రూర్ జూన్ 16 మేజర్ న్యూస్ (సూర్య): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ యొక్క ఆదేశానుసారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అనుమతితో హకీం పేట కరీంనగర్ అదిలాబాద్ జిలా లోని స్పోరట్స్ స్కూల్లో 4వ తరగతి లో అడ్మిషన్ కొరకు సెలక్షన్స్ 17/06/2025 మంగళవారం రోజున జడ్పిహెచ్ఎస్ తొర్రూర్ హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించబడు నని తొర్రూరు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహంకాళి బుచ్చయ్య అన్నారు.ఈ సెలక్షన్స్ కి వచ్చే విద్యార్థులు పర్సనల్ ఫోన్లో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోని ఉండాలి. tgss .telangana.gov.inewebsiteలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్నవాళ్లు మాత్రమే అర్హులు.01/09/2016 , 31/08/2017 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు.

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలి

### సూపర్వైజర్ నాగమణి

### అమ్మమాట అంగన్వాడి బాటలో సామూహిక అక్షరాభ్యాసనిర్వహణ



నెల్లికుదురు జూన్ 16 మేజర్ న్యూస్(సూర్య) ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూపర్వైజర్ నాగమణి అన్నారు. సోమవారం మండలంలోనితొర్రూరు ప్రాజెక్టు నెల్లికుదురుసెక్టర్ 1 దుర్గాభవానితండా గ్రామపంచాయతీలోని పీన్య తండా,రామోజీ తండా, భగ్గుతండాఅంగన్వాడి సెంటర్లలో సూపర్వైజర్ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకుఅంగన్వాడీ కేంద్రంలో మహిళలకు బాలింతలకు చిన్నారులకు ఎగ్ బిర్యాని వండివడ్డించారని,ఐదేళ్ల లోపు చిన్నారుల పేర్లుఅంగన్వాడి కేంద్రాలలోనమోదు చేయాలని,చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతోపాటుపౌష్టిక ఆహారం అందుతుందని అన్నారు.చిన్నారుల ఎదుగుదలకు,మహిళల ఆరోగ్యానికి అంగన్వాడి కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు సరస్వతి,సునీత,పద్మ, గర్భిణీలు బాలింతలు,స్కూల్ టీచర్లు లక్ష్మణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం

# వ్యాయామం శక్తిని పెంచుతుంది

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 16 (మేజర్ న్యూస్): క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు, ఆందోళనలను నివారించవచ్చనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తోపు కుంటలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రెండు ఓపెన్ జిమ్ సెంటర్లులు ఉన్నాయని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, ఆత్మగౌరవాన్ని మెరుగుపరు స్తుందని, వ్యాయామం అధిక బరువు పెరగకుండా నిరోధించడంలో, బరువు తగ్గకుండా ఉండటానికి సహాయపడుతుందని అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరిగినదని అన్నారు. ఇళ్ళు లేని నిరుపేదలు ఆందోళన చెందవద్దనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

వరంగల్, జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య: పేదవారి ఆత్మగౌరవ ప్రతిక సొం త ఇల్లు అని, వారి కలలను సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ము ందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ ,పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఓ సిటీ లోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఉత్తర్వుల జారీ చేసే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్ , మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుల తో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో అందిస్తామని పేదవారికి అందజేయలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి నిరుపేద బిడ్డకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించు కోవడానికి అవకాశం కల్పించిందన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధికి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని పేర్కొన్నారు. వరంగల్ తూర్పు నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 1659 ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వుల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. మిగిలిన అర్హులైన లబ్ధిదారులకు వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకొని గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని మంత్రి కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి



తెలిపారు. అన్ని రంగాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందుకెళ్తున్నామని, పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు నగరంలో స్లమ్ ప్రాంతాల్లో గుడిసెలు నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇంచార్జ్ మంత్రిని కోరగా, లేఅవుట్ ప్రతిపాదన సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆదేశించారని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ కలలను సాకారం చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారని, వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి నిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు పారదర్శంగా ఇల్లు మంజూరు చేస్తాం; కలెక్టర్ డాక్టర్ సత్య శారద అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇల్లు మంజూరు చేస్తామని, పథకం అమలులో ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ ఇల్లు నిర్మించుకోవాలని, విడతల వారీగా మూడు విడతల్లో లబ్ధిదారుని ఖాతాలో నేరుగా 5 లక్షల రూపాయలు జమ



అవుతాయని తెలిపారు. నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. లబ్ధిదారులు కేవలం రవాణా చార్జీలు మాత్రమే భరించాల్సి ఉంటుందని తెలిపారు. ఇది నిర్మాణ వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తూ ఉందని, తద్వారా ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఇంచార్జ్ మంత్రి, మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ నగరంలో స్లం ఏరియాస్ లో ఉన్న గుడిసె వాసులకు ఇండ్ల పట్టాల మంజూరు నేపథ్యంలో లేఅవుట్ చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ లబ్ధిదారులు త్వరగా గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి పేదవానికి ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. వరంగల్ పట్టణంలో లెనిన్ నగర్, బి ఆర్ నగర్ తదితర స్లమ్ ఏరియాలలో గుడిసెలలో నివసిస్తున్న పేదవారికి పట్టాలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు స్వీకరించిన లబ్ధిదారులు వచ్చే పది రోజుల్లోగా ఇండ్ల నిర్మాణాలకు గ్రౌండింగ్ చేయాలన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి , కార్పొరేటర్లు వస్కుల బాబు ,సోమిశెట్టి ప్రవీణ్, పల్లం పద్మ , అరుణ, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ, పోశాల పద్మ, కావేటి కవిత, బైరబోయిన ఉమా, దామోదర్ యాదవ్, గుండు చందన, పూర్ణ చందర్ ,ఓని స్వర్ణ లత , ఫుర్కాన్ బాల్నే సురేష్ ,బస్వరాజు కుమార స్వామి, సురేష్ జోషి , ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి రామ్ రెడ్డి, పిడి హౌజింగ్ గణపతి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రజా ప్రభుత్వ పాలన



ప్రతీ పేదవాడి సొంతింటి కలను

నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పలు గ్రామాల్లో జీపీ బిల్డింగ్స్, అంగన్వాడీ బిల్డింగ్, సీసీ రోడ్లు,

సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

కొత్తపల్లిగోరి మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు

శంకుస్థాపన, లబ్దిదారులకు మంజూరీ పత్రాలను

పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్





కొత్తపల్లిగోరి(రేగొండ), జూన్ 16, మేజర్ న్యూస్ (సూర్య) : పేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం కొత్తపల్లిగోరి మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో కొత్తపల్లిగోరి మండల కేంద్రంతో పాటు సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, కోనరావుపేట, కొత్తపల్లి(కే), నిజాం పల్లి, రాజక్కపల్లి, చిన్నకోడెపాక గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల కు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేంకటేశ్వ ర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడైన పాలకుర్తి తిరుపతి - స్వప్న ల ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, మట్టి తీసి నిర్మాణ పనులను మొదలుపెట్టారు. అనంతరం సుల్తాన్ పూర్, కొత్తపల్లి(కే) గ్రామాల ల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రాజక్కపల్లి, చిన్నకోడెపాక గ్రామాలల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే కొత్తపల్లిగోరి లో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మె ల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

## భావితరాలకు స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్

కొత్తపల్లిగోరి మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో డీయంఎఫ్టి నిధులు రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... భావితరాలకు స్ఫూర్తి ప్రదాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే అన్నారు. మన దేశాన్ని రాచరికం నుంచి ప్రజాస్వామ్య దేశంగా మనుగడ సాగించడానికి అంబేద్కర్ రాత్రిం బవళ్లు నిద్రాహారాలు మాని ప్రజలకు రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొ న్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైందని, ప్రజాస్వామ్య దేశంగా భారత్ పరిఢవిల్లుతోందని, అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన ప్రదాత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్,పిఎసిఎస్ చైర్మన్ విజ్ఞన్ రావు,ఎన్ఎస్ఆర్,కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షుడు నర్సయ్య, సూదనబోయిన ఓం ప్రకాష్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, పలువురు జిల్లా,మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు భూపాలపల్లిలో ఉపముఖ్యమంత్రి భట్టి పర్యటన

మొదటి పేజీ తరువాయి..

పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని తెలిపారు.ఉదయం 8 గంటలకు హైదరాబాదులోని బేగంపేట్ ప్రజా భవన్ నుంచి ప్రయాణమై ఉదయం 11 గంటలకు భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చేరుకుంటారని తెలిపారు. అక్కడ అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారని అన్నారు.11:10 – 11:40 గంటల మధ్య చెన్నాపూర్ గ్రామంలో నిర్మితమైన 33/11 కె.వి. ఉపస్టేషన్ను ప్రారంభిస్తారని, అనంతరం11:40 గంటలకు చెన్నాపూర్ నుంచి మంజూర్ కు ప్రయాణం అవుతారని అన్నారు.మధ్యాహ్నం 12 గంటల నుండి 12:45 గంటల వరకు మంజూర్ నగర్, భూపాలపల్లి మండలం, నవాబుపేట, చిట్యాల మండలం, ధర్మారావుపేట, గణపురం మండలంలో నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.12:45 – 01:30 గంటల వరకు మంజూరు నగర్ లో జరిగే ప్రజాసభలో పాల్గొంటారని అన్నారు. అనంతరం భోజన విరామం ఉంటుందని 02:30 –04:00 గంటల వరకు కెటీపీపీ గెస్ట్ హౌస్లో సింగరేణి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు.సాయంత్రం 4:00 గంటలకు జయశంకర్ భూపాలపల్లి నుండి ఖమ్మం జిల్లా ప్రయాణమవుతారని రాత్రి 7:30 గంటలకు ఖమ్మం చేరుకొని అక్కడ రాత్రి బస చేస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి జిల్లాలో జరుగుతున్న విద్యుత్, పరిశ్రమల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారని ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎమ్మెల్యే కలెక్టర్ ఆదేశించారు.









## మంత్రి కొండా సురేఖను కలిసిన కలెక్టర్, కమిషనర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా పాలనాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ స్నేహ శబరీష్ ,జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్పేయి సోమవారం అటవీ, పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను రహదారులు, భవనముల శాఖ విశ్రాంతి భవనంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం వారు జిల్లా అభివృద్ధికి సంబంధించిన విషయాలపై కొద్దిసేపు చర్చించారు.



# పెండింగ్ ఉండొద్దు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్







జనగామ అర్బన్, జూన్,16, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ సమస్య లపై ప్రజల నుండి వినతులను స్వీకరించారు . ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. ఎప్పటికప్పుడు దరఖాస్తుల పైన క్షేత్ర స్థాయి విచారణ చేసి సమస్య లను పరిష్కరించి సంబంధిత దరఖాస్తు దారులకి సమాచారం అందించాలన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమం లో వివిధ సమస్య ల పైన కలెక్టర్ ప్రజల నుండి 56 దరఖాస్తు లను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం వివిధ శాఖలకి చెందిన అధికారులతో పలు అంశాల పైన కలెక్టర్ రివ్యూ చేశారు . ఇందిరమ్మ ఇళ్ల గురించి మా ట్లాడుతూ మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేప ట్టేలా మండల స్పెషల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రొసీడింగ్స్ తీసుకున్న వారి జాబితాను ప్రతీ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రదర్శించాలని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమయ్యాయనిమండల స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను విజిట్ చేస్తూ మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమన్ నాయక్, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డిఎస్ వెంకన్న, డి ఆర్డిఓ వసంత, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### ఈనాటి గ్రీవెన్స్ దరఖాస్తులలో కొన్నింటి వివరాలు

జనగామ జిల్లా కేంద్రం నుండి 13వ వార్డుకు చెందిన చెరుకు ప్రమీల దరఖాస్తు అందిస్తూ.. తన కొడుకు శ్రీకాంత్ దివ్యాంగుడని, తాము పురాతనమైన కురుస్తున్న పెంకుటింట్లో జీవనం గడుపుతున్నామని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన రైతులు పోరల కృష్ణ, కర్రె రవీందర్, బామండ్ల పెద్దాపురం రైతులు విజ్ఞాపన అందిస్తూ కోమటి చెరువు బ్రాహ్మణ కుంట చెరువు శిఖంలో బోర్లు వేసి వ్యవసాయం సేద్యం చేస్తు.. పట్టా భూములకు దారి లేకుండా చేశారని, వ్యవసాయం సీజన్ మొదలైనందున తాము పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. పాలకుర్తి కి చెందిన ఈ. నాగరాజు తాను దివ్యాంగుడనని, ఉన్నత విద్యలు అభ్యసించానని, తనకు జీవనోపాధి కల్పించాలని విజ్ఞప్తి అందించారు.చిల్పూర్ మండలం మల్కాపూర్ కు చెందిన గంకిడి వీరారెడ్డి.... తాను అంధుడినని హైదరాబాదులోని జీఎస్టీ కార్యాలయంలో పనిచేస్తానని, తనవంతు వాటాకు వచ్చిన 1ఎకరం 10 గుంటలతో పాటు ఇంటి స్థలం కూడా తన అన్న, వదినలు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్

వరంగల్ టౌన్, జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తెలిపారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పయ్ ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వినతులు పెండింగ్ లో ఉండకుండా అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆదనవు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సెక్రటరీ అలీ వేలు ,ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రచిందర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్ టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సైన్స్ మనిషి కంచ కట్టయ్య స్మృతి వనం

### హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




చెన్నారావుపేట , జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య : సైన్స్ టెక్నాలజీ గురించి తెలుసుకొని గుండె వ్యాధి కి వాల్స్ జయించిన సైన్స్ మనిషి కంచ కట్టయ్య గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదని కొట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపి అనారోగ్య కారణంతో గత పది రోజుల క్రితం తుది శ్వాస విడిచిన కంచ కట్టయ్య చనిపోవడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాపయ్యపేటప్రొఫెసర్ కంచ ఐలయ్య ఆధ్వర్యంలో గుడ్ షి ఫర్డ్ పాఠశాలలో నిర్వహించిన స్మృతి వనం యాది సభకు ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జీవితాంతం అన్నగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి మూఢనమ్మకాలు వద్దు సైన్సు వద్దు అని దిశగా ప్రయాణించి అందరికీ ఆదర్శంగా నిలిచి గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఊపిరి పోశారని, ఎంతోమంది విద్యార్థులకు సైన్స్ పైన, మంచి అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లడం చాలా గొప్పగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా కట్టయ్య మరణించడం చాలా బాధాకరమన్నారు. కట్టయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్, కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, మట్టి మనిషి కొల్లూరు సత్తయ్య, డాక్టర్ ప్రసాద్ రావు, మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, గద్వాల్ ఇన్చార్జి సరిత తిరుపతయ్య, బిషప్ జోసెఫ్ డి సోజ, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ రవీందర్ యాదవ్, ప్రొఫెసర్ రవీందర్ యాదవ్, ప్రొఫెసర్ రామయ్య సిపార్డు, సిపిఎం రాష్ట్ర నాయకులు రాములు, టి పి సి సి ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్, తోపాటు వివిధ రాజకీయ నాయకులు, ప్రజా, కుల సంఘ నాయకులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బైపీసీలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించిన మోషన్ విద్యార్థి



హసన్పర్తి, జూన్ 16,మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం విడుదల చేసిన ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో హన్మకొండలోని రాజస్థాన్ కోటాకు సంబందించిన మోషన్ జూనియర్ కాలేజీ విద్యార్థిని ఒల్లోజి హరిహరిణి (2538118220) బైపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించినట్లు మోషన్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ ర్యాంక్ సాధించిన విద్యార్థిని, ఈ విజయం కోసం కృషి చేసిన అధ్యాపకులకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గిరిజనులు ఆర్థికంగా ఎదగాలి



తరిగొప్పుల జూన్ 16 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డిటిడిఓ ప్రేమకళ అన్నారు తరిగొప్పుల మండలంలోని బొంత గట్టు నాగారం రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన గ్రామ పంచాయతీ జాల్బాయ్ తండా బొత్తల పర్రె బొజ్యా తండా బొంతగట్టు నాగారం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం ధర్తీ అభజన్ భాగీదారి అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రేమకళ మాట్లాడుతూ గిరిజన ప్రజలకు కావలసిన ఆధార్ కార్డు రేషన్ కార్డు ఆయుష్మాన్ భారత్ కార్డు పీఎంజేవైఎ క్యాస్ట్ సర్టిఫికేట్ పీఎం కిసాన్ కార్డు జిందాన్ అకౌంటు ఇన్సూరెన్స్ కవరేజీ పి ఎం జె జె బి వై, పి ఎం ఎస్ బి వై సోషల్ సెక్యూరిటీ పెన్షన్ ఎంప్లాయ్మెంట్ అండ్ లివిహుడ్ జాతీయ ఉపాధి హామీ పథకం పీఎం విశ్వకర్మ ముద్ర లోన్ మహిళా సంక్షేమ శాఖ స్కీం ద్వారా గిరిజన ప్రజలు లబ్ది చేకూర్చే లాగా ప్రజలకు అవగాహన కల్పించారు వీరికి కావలసిన మౌలిక సదుపాయాల గురించి క్షుణ్ణంగా వివరించారు అర్హులైన లబ్ధిదారులు నిన్న మరియు నేడు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బి రమాదేవి ఏ డి టి ఓ నాగ సాగర్ ఎంపీడీవో దేవేందర్ రెడ్డి ఎంఈఓ జానకి ఏపీవో లింగయ్య బెటర్నరీ డాక్టర్ శశికాంత్ మెడికల్ ఆఫీసర్ ఉదయ్ కుమార్ ఏపీఎం పెన్షన్ ఇంచార్జి సురేందర్ ఆర్ ఐ ఆంధ్రయ పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ మమత మాధవి రాజు ప్రజాప్రతినిధులు మహిళా సంఘాలు యువకులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం ఎస్ఎఫ్ఐ




**ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి**

**ఎస్ఎఫ్ఐ18 వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి**

**ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్**



మహదేవపూర్. జూన్ 16 మేజర్ న్యూస్ సూర్య: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ఈనెల 27 నుంచి 30 వరకు జరిగే ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వారు ఈ సందర్భంగా అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ మహదేవపూర్ మండల కేంద్రంలో ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలలు ఉన్నప్పటికీ హాస్టల్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఈ సందర్భంగా తెలియజేశారు తక్షణమే మండల కేంద్రంలో చదువుకునే విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు దాంతోపాటు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ గత నాలుగు సంవత్సరాల నుంచి విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి విద్యార్థులని మోసం చేసిందని వారు అన్నారు అర కొర నిధులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి సందర్భంగా తెలియజేశారు దాంతోపాటు అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలకు అదేవిధంగా కేజీబీవీలకు సొంత భవనాలు వెంటనే నిర్మించాలని అన్నారు విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు దాంతోపాటు ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం చార్జీలు పెంచాలని నిర్ణయం తీసుకున్నారు వాటిని వెంటనే తగ్గించాలని సందర్భంగా డిమాండ్ చేశారు డిగ్రీ మరియు ఇంటర్ కళాశాలకు వచ్చే విద్యార్థులు నిరుపేద విద్యార్థులు బస్ సౌకర్యం ద్వారా వస్తున్నారని తెలియజేశారు బస్ చార్జీలు ఎక్కువ పెంచడం ద్వారా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని వారు అన్నారు తక్షణమే పెంచిన బస్ చార్జీలను తగ్గించాలని వారికి సందర్భంగా డిమాండ్ చేశారు లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# తెలుగు సాహిత్యంలో మేటి కవి పడిదం రాజేందర్



చెన్నారావుపేట, జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య : తెలుగు సాహిత్యంలో గట్టి అక్షర విత్తనాలను నాటి సాహిత్య వృక్షాలను సృష్టించిన ఘనుడు ప్రముఖ యువ రచయిత పడిదం రాజేందర్ అని కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ అన్నారు. రాజేందర్ పూర్వ కవులు గర్వపడేలా చేస్తూ తర్వాతి కవులకు ఆదర్శంగా నిలిచే నేటి కవిగా స్థానం సంపాదించుకున్నాడన్నారు. తన రచన గొప్ప సాహిత్యం తో కష్టజీవుల గుండెచప్పుడును తెలంగాణ సమాజానికి చాటి చెప్పారని తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పాపయ్య పేటగుడ్ షే ఫర్డ్ పాఠశాలలో పడిదం రాజేందర్ రచించిన (అస్మక రాజ్యమే నా తెలంగాణ ) అనే గేయ కావ్య పోస్టర్ ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలోని ప్రముఖ కవులందరి కవితలను విశ్లేషిస్తూ సంపటాలుగా తీసుకొచ్చిన ఘనత రాజేందర్ సొంతమని అన్నారు. తెలుగు సాహిత్యంలో తన దైన శైలిలో ముద్ర వేసిన పడిదం రాజేందర్ అని వినూత్న ఒరవడులను అందిపుచ్చుకోవడంలో ఆయన నైపుణ్యత కలిగి ఉన్నాడని అభినందించారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో ఆర్తి నిండిన కవిత్వానికి నిలయమని ఇక్కడి కవులు ఉద్యమ కాలంలో నిప్పులు కురిపించారని రాజకీయ ఉద్యమానికి సమాం తరంగా సాహిత్య ఉద్యమాన్ని నడిపారని వివరించారు. పడిదం రాజేందర్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలోని అక్కల్చేడ గ్రామానికి చెందిన తాను తెలంగాణ నుంచి చాలా స్ఫూర్తిని పొందానని తన కవిత్వాన్ని ఇక్కడి కవులు చక్కగా ఆస్వాదించి విశ్లేషించారని ఎక్కడైనా కవితల జెండా ఎగర వేయడమే కవుల లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి గాయకులు డాక్టర్ శరత్ చమార్, యోజన, రామంచ భారత్, తాళ్ల సునీల్, రేల కుమార్, జూపాక శివ, గాదపాక బాబు, మారముల్ల ఆనందం, వేదాంత మౌర్య, జనగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో రైతు నేస్తం




### రైతు నేస్తం.... రైతులకు ఎంతో మేలు
### ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం ద్వారా
### తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం
### రైతుల సంక్షేమమే ధ్యేయంగా
### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది
### వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో గొప్పది
### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

సంగెం, జూన్ 16 (మేజర్ న్యూస్ సూర్య ) : రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలందించడం కోసం రైతు నేస్తం కార్యక్రమం ఎంతగానో మేలు చేస్తుందని ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసారం అయ్యే వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, సలహాల మేరకు పంటలను పండించి అధిక దిగుబడులను సాధించే విధంగా రైతులు కృషి చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం రోజు సంగెం మండలం మొండ్రాయి గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా మండల అధికారులు వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే పాల్గొన్నారు.రైతు వేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతునేస్తం కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా ముఖాముఖి ఆదర్శరైతుల అనుభవాలు, వ్యవసాయరంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను రైతులకు తెలియజేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవసాయరంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంన్నదని,అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సరంలోనే దాదాపు 78వేల కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రైతాంగం సుభిక్షంగా ఉండేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయని పథకాలను ఇప్పటికే అమలు చేసి వివిధ రాష్ట్రాలకు ఒక దశ, దిశ చూపించిందన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా పథకాలను రద్దు చేసింది. పదేళ్లపాటు వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు ఇవ్వలేదు. రైతులు వ్యయసాయంలో సోలార్ పంపుసెట్లను ఉపయోగించాలి. పేదలకు భూములు పంచింది, పట్టాలు పంచింది ఇందిరమ్మ ప్రభుత్వమే. భూ గరిష్ఠ పరిమితి చట్టం చేసి.. దొరల వద్ద ఉన్న అధిక భూమిని సేకరించింది. ఆ భూమిని పేదలకు పంచింది ఇందిరమ్మ ప్రభుత్వమే అని అన్నారు.రైతులను వరి వేయొద్దని చెప్పిన కెసిఆర్ తన ఫామ్ హౌస్లో మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారని, తన ఫాంహౌస్లో పండించిన వరిని క్వింటాల్కు రూ.4 వేల చొప్పున అమ్ముకున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలు దొడ్డు బియ్యం తినట్లేదు. కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం పక్కదారి పట్టించారని వివరించారు. సన్నబియ్యం తినే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రానికి సరిపడా సన్నబియ్యం కావాలంటే సన్నవడ్ల సాగును ప్రోత్సహించాలని భావించామని వివరించారు.ప్రభుత్వం పంటసాగు చేసే సమయానికి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రైతు భరోసా పథకం కింద సంగెం మండలంలోని రైతులకు 15519 మంది రైతులకు 15కోట్ల37 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రైతు బీమా పథకం ద్వారా 69 మంది రైతులకు 3కోట్ల 45 లక్షలు పంపిణీ చేశామన్నారు.అలాగే దేశ చరిత్రలో 2 లక్షల లోపు రుణమాఫీ చేసి చారిత్రక నిర్మాణాన్ని సృష్టించామని అన్నారు. రైతు రుణమాఫీ ద్వారా సంగెం మండలంలోని 5401 మంది లబ్ధిదారులకు 41కోట్ల88 లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు.సన్న వడ్లకు రూ 500 బోనస్ ద్వారా 1510 మంది రైతులకు 3,19,09, 600రూ,అలాగే సబ్సిడీ ద్వారా 250 క్వింటాన్ల జీలుగా విత్తనాలను పంపిణీ చేశామన్నారు.వ్యవసాయ రైతుల యొక్క ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల అధికారులు వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# మోడీ పాలన ప్రపంచానికి ఆదర్శం

తరిగొప్పుల జూన్ 16 మేజర్ న్యూస్ సూర్య : నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన ప్రపంచానికి ఆదర్శమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ మరియు ఆవుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ వికాస్ భారత్ అమృతకాలంలో సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి నూతన యుగానికి నాంది పలుకుతున్నారని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల జీవన ప్రమాణాలు కోసం ప్రపంచంలో నే భారతదేశ ప్రతిష్టను ఇమిడింప చేస్తున్నా మోడీ ఆలోచన విధానంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకానికి కేంద్రం బిందువుగా ఉందన్నారు 11 నెలలలోనే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగడం మనమందరం గర్వించదగ్గ విషయమని వారు కొనియాడారు బూతు అధ్యక్షులు మాట్లాడుతూ యావత్ ప్రపంచం మొత్తం భారతదేశం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూస్తూ పక్క దేశాలు వణికిపోతున్నా యి అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రె యాదగిరి మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మాచారి రాజు అల్వతి సుధాకర్ రాజశేఖర్ రాజు మహేష్ రవి తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా ప్రజా ప్రభుత్వ పాలన

### ప్రతీ పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి, జూన్ 16, మేజర్ న్యూస్ సూర్య: పేదలకు అండగా ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం నల్లబెల్లి మండలం లేంకాలపల్లి, రుద్ర గూడెం, రంగాపురం గ్రామాలలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు,పలువురు జిల్లా,మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# హసన్పర్తి వాసవి క్లబ్ అధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమాలు

హసన్పర్తి, జూన్ 16, మేజర్ న్యూస్ (సూర్య): వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రతి యేటా ప్రతిష్టాత్మకంగా చేపట్టే కార్యక్రమాల్లో డాన్ టు డస్క్ ఒకటని, ఇందులో భాగంగా రెండు రోజులు రెండు వేల క్లబ్బులు, లక్ష మంది సభ్యులు దేశ విదేశాల్లో పెద్ద ఎత్తున పాల్గొని కోట్లాది రూపాయల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని, ఈ జిల్లాలోని 9 వ రీజియన్ లోని వాసవి క్లబ్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ చందా శ్రీధర్ అన్నారు. వాసవి క్లబ్ హసన్ పర్తి అధ్వర్యంలో సోమవారం ముందుగా ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గోశాలలో గరుకుస్థంభాన్ని ప్రారంభించారు.





అనంతరం చెప్పులు కుట్టే వారికి గొడుగులు పంపిణి చేశారు. అనంతరం హసన్ పర్తిలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో, కేశవపూర్ లోని బాలవికాస వాటర్ ప్లాంట్ వద్ద సిమెంట్ బెంచీలు అందజేశారు. విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. అన్నం పెట్టే రైతన్న వెల్గటి రాజిరెడ్డిని, దేశ రక్షణలో సేవలందించిన వెంగళ శ్రీనివాస్(ఆర్మీ )ను, ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు సంద్రు నాగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో గెస్ట్ ఆఫ్ హానర్ గా పాల సత్యనారాయణ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి పబ్బతి నాగభూషణం, రీజియన్ చైర్మన్ బజ్జూరి రవిందర్, జిల్లా జాయింట్ సెక్రెటరి అప్పని శంకర్, క్లబ్ కార్యదర్శి నాగమల్ల మాధవశంకర్, కోశాధికారి చిదర పురవర్ధన్, మాజీ అధ్యక్షులు మంచెన శ్యాంసుందర్, బెలిదె లక్ష్మణ్, అనుగం సతీష్, నాగమల్ల విరుపాక్షం, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ అధికారులపై గిరిజనుల దాడి

### రిజర్వ్ ఫారెస్ట్లో వేసిన గుడిసెలను కాళీ చేపించే క్రమంలో ఘర్షణ

ఏటూరునాగారం. జూన్ 16మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం నార్త్ రేంజ్ అటవీ శాఖ అధికారులపై, ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలోని రిజర్వ్ ఫారెస్ట్లో గుడిసెలు వేసిన గిరిజనులు సోమవారం రోజున దాడులకు దిగారు. జరిగిన ఘటన ప్రకారం.గత సంవత్సర కాలంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం నార్త్ రేంజ్ అటవీ శాఖ పరిధిలోని రొయ్యూర్ బీట్, రోయ్యూర్ సెక్షన్ లోని రిజర్వ్ ఫారెస్ట్ లోని అటవీ ప్రాంతంలో కొంత మంది గిరిజనుల అక్రమంగా గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. అయితే ఇటీవల పలుమార్లు అక్రమంగా అటవీ శాఖ అధికారులు హెచ్చరి కలు చేసి



గుడిసెలను తోలగించిన తిరిగి గుడిసెలు నిర్మిస్తూ అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలోనే అక్రమం గా అటవీ ప్రాంతంలో గుడిసెలు వేసిన వారికి కౌన్సి



లింగ్ నిర్వహించి గుడిసెలను తోలగించే ప్రయత్నంలో సోమవారం రోజున ఉదయం అటవీ శాఖ అధికారులపై గుడిసెలు వేసిన గిరిజనులు తిరగ బడగా తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే గుడిసెలు వేసిన గిరిజనులు అటవీ శాఖ అదికారుల పై కారం పోడి చల్లుతూ..కర్రలతో దాడులకు దిగారు. ప్రాణ భయంతో అటవీ శాఖ అధికారులు పరుగులు తీయాగా, ఇదే క్రమంలో గుడిసెలు కూల్చి వేయడానికి వచ్చిన జేసీబీ వాహనం పై దాడి చేయగా అద్దాలు పగిలిపోయాయి. డ్రైవర్ పై కత్తితో దాడి చేయగా డ్రైవర్ కు గాయం అయినట్లు సమాచారం. పరిస్థితి విషమించడంతో వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి,కన్నాయిగూడెం



పోలిస్లు ఘటన స్థలానికి చేరుకొని ఘర్షణను అదుపులోకి తీసుకోచ్చారు. అయితే జరిగిన ఘటన పై అటవీ శాఖ అధికారులు స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్టు సమాచారం. అలాగే అటవీ శాఖ పరిధిలో అక్రమంగా రిజర్వ్ ఫారెస్ట్లో గుడిసెలు వేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అటవీ శాఖ అధికారులు తెలుపుతున్నారు.

**జరిగిన ఘటన పై వివరణ ఇచ్చిన నార్త్ రేంజ్ డిప్యూటి రేంజ్ అధికారి ఏండీ అప్సర్ ఉన్నిసా..**

అక్రమంగా అటవీ ప్రాంతంలో గుడిసెలు వేసిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి గుడిసెలు తోలగించే ప్రయత్నం చేసాం. ఈ క్రమంలోనే గుడిసెలు వేసిన గిరిజనులు మా పై కర్రలు,కారం పోడితో దాడికి దిగారు. పరిస్థితి చేయి దాటి పోయింది. జేసీబీ డ్రైవర్ అల్లం రమేష్ కు గాయాలు అయ్యాయి. పోలిసులు సాయంతో అక్కడి నుండి ప్రాణాలతో బయట పడ్డాం.





# వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రమేష్



భూపాలపల్లి టౌన్ జూన్ 16 మేజర్ న్యూస్ సూర్య: వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా సిరంగి రమేష్ (జడ్.పి.హెచ్.ఎస్ మహదేవపూర్ బాయ్స్) ప్రధాన కార్యదర్శిగా గట్టి కొప్పుల సురేష్ కుమార్ (జడ్పి హెచ్ఎస్ మడతపల్లి) ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి తమ్మనవేని రాజయ్య, జి విజిత తెలిపారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అందరూ ఏకగ్రీవంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను ఎంపిక చేయడం పట్ల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు ఈ అధ్యక్ష పదవి తనలో మరింత బాధ్యత పెంచిందని సిరంగి రమేష్ అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లకు పీఈటీలకు ఏ సమస్య వచ్చినా ముందుంటానని హామీ ఇచ్చారు క్రీడారంగంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాను అగ్రస్థానంలో నిలపడమే తమ లక్ష్యమని అన్నారు.



## నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### మండల వ్యవసాయ శాఖ అధికారిని సుప్రజ్యోతి



కాళేశ్వరం జూన్ 16 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో ఫర్టిలైజర్ షాపుల లో మండల వ్యవసాయ శాఖ అధికారిని సుప్రజ్యోతి తనిఖీలు నిర్వహించారు. షాపు యాజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిచాలని నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం స్థానిక సరస్వతి ట్రేడర్స్ కాళేశ్వరం లోని ఫెర్టిలైజర్ షాపు లో తనిఖీలుచేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో షాపు యజమాని కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## బయ్యారం మండలంలో విద్యుత్ అధికారుల మొబైల్ నంబర్లు మార్పు. -విద్యుత్ శాఖ ఏఈ సుమన్.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూన్ 16.బయ్యారం మండలంలో విద్యుత్ అధికారులు,సబ్ స్టేషన్ల మొబైల్జినంబర్లు మార్పు చేయడం జరిగిందని విద్యుత్ శాఖ బయ్యారం మండల ఏఈ సుమన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుమన్ ఏఈ కొత్తపేట, 8712481617. -సందీప్-సబ్ ఇంజనీర్ - 8712481618.-బయ్యారం సబ్ స్టేషన్ - 8712481612.-సలీం-బయ్యారం లైన్ ఇన్స్పెక్టర్ - 8712481615. -కొత్తపేట సబ్ స్టేషన్-8712481613.-ఉపేందర్-కొత్తపేట లైన్ ఇన్స్పెక్టర్- 8712481614..కావున పైన పేర్కొన్న సంబంధిత నంబర్ల ఆధారంగా విద్యుత్ శాఖ సమాచారం నిమిత్తం సంప్రదించవచ్చని విద్యుత్ శాఖ బయ్యారం మండల ఏఈ సుమన్ తెలిపారు.

## ముగిసిన శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు... కన్నుల పండువగా స్నాపన తిరుమంజన సేవ, మహా పూర్ణాహుతి, పుష్కరిణిలో చక్రస్నానం..







కేసముద్రం, జూన్ 16: కేసముద్రం మున్సిపాలిటీ పరిధి, అమీనాపురంలోని శ్రీ భూనీల సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు సోమ వారంతో ముగిశాయి. సోమవారం ఉదయం చతుస్థానార్చన, మహాపూర్ణాహుతి,నవకలష స్నానం,చక్రస్నానం, సాయంత్రం సహస్రనామ స్తోత్ర పారాయణం, ద్వాదశ ఆరాధన, శ్రీపుష్పయాగం,దేవత ఉద్వాసనం,సప్తావరణం,మహా కంంభప్రోక్షణ, ఋత్విక్ సన్మానం, మహదాశీర్వచనం తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు ముగిశాయి. ఈ ఉత్సవాలలో దేవస్థాన అధ్యక్షులు వోలం మురళి, సెక్రెటరీ బచ్చు పరమేశ్వర్, కోశాదికారి కోయగూరి యాకూబ్ రెడ్డి ,ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, బాణాల నాగరాజు ,శ్రీరాం సంతోష్,లక్కాకుల నర్సయ్య తో పాటు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీతో వెంటనే శాంతి చర్చలు జరపాలి




## ఏజెన్సీలో ఉన్న పోలీసు బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలి.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 16.ఆదివాసీలపై జరుపుతున్న యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ జూన్ 17న హైదరాబాదులో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు.

ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల ఖనీజసంపదను కార్పొరేట్ సంస్థలకు బౌలజాతి కంపెనీలకు అప్పజెప్పటం కోసమే ఆపరేషన్ కగార్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. వివిధ గ్రామాల్లో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న సందర్భంగా మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు ఫిఫ్త్ షెడ్యూల్ సిక్స్త్ షెడ్యూల్ లో ఉన్న భూభాగాలు అడవుల పై ఆదివాసులకే హక్కులు ఉన్నాయని రాజ్యాంగం చట్టాలు చెబుతున్నప్పటికీ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడతామని ప్రమాణం చేసిన మోడీ సర్కార్ వాటి అమలును తుంగలో తొక్కి దేశ సంపదను ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు తెగ నమ్మటానికి చట్ట సవరణ లు చేస్తూ ఆదివాసీల హక్కులను హరించి వేస్తూన్నారు.ప్రశ్నిస్తున్న వారిని అడ్డుపడుతున్న ఆదివాసులను అమానుషంగా హత్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కనీస పౌర.ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తూ 2026 మార్చి చివరి నాటికి నక్సలైట్లను అంతమొందిస్తామని హెచ్చరికలు జారీ చేస్తూ ప్రకటనలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. ఈ దేశంలో ఉన్న దోపిడీ.పీడన అణిచివేత పేదరికం అసమానతలు లేని నవ సమాజ స్థాపన కోసం పోరాడుతున్న దేశభక్తులైన నక్సలైట్ల ను వారికి సహకరిస్తున్న ఆదివాసులను అమానుషంగా అంతం చేసే అనాగరిక చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు పౌర ప్రజాస్వామ్య హక్కులను కాపాడే వారందరూ గమనిస్తున్నారని అన్నారు.నక్సలిజాన్ని అంతం చేయడం హిట్లర్ కే సాధ్యం కాలేదని గుర్తు చేసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇప్పటికైనా ఆర్.ఎస్.ఎస్ బిజెపి హిందుత్వ మతోన్మాద మోడీ సర్కార్ ఆపరేషన్ కాగర్ వెంటనే నిలుపుదలచేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసులపై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 17న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ పార్టీ శ్రేణులకు. ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఫలించిన ఉపాధ్యాయుల ఇంటింటి సర్వే...




## అడ్మిషన్లలో చరిత్ర సృష్టించిన కల్వల ప్రాథమిక పాఠశాల
## అడ్మిషన్ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగుల పిల్లలు
## మూడు రోజులలో 65 అడ్మిషన్లు
## ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కళ్లెం వీరారెడ్డి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తున్న ప్రజలు

కేసముద్రం, జూన్ 16: కేసముద్రం మండలం,ఎంపీపీఎస్ కల్వల పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం కళ్లెం వీరారెడ్డి నేతృత్వంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నిర్వహించిన ఇంటింటి సర్వే చక్కటి ఫలితాలను ఇచ్చింది. 2025-26 విద్యా సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను పించేందుకు ఏప్రిల్ 18 నుండి 23 వరకు,అలాగే జూన్ 1 నుండి 11 వరకు అడ్మిషన్ల నిమిత్తం ఇంటింటి సర్వేను కల్వల గ్రామం తో పాటు చుట్టు పక్కల తండాలైన ధరావత్ తండా, భాగ్య నాయక్ తండ ,బావాజీ తండా ,వనాలకుంట తదితర తండాలు, అమీనాపురం బీసీ కాలనీ, హనుమంతరావు కాలనీ లను బడిబాటలో భాగంగా ఇల్లులు తిరిగి పిల్లలను తమ పాఠశాల లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఫలితంగా జూన్ 12, 13, 16 తేదీలలో సుమారు 65 అడ్మిషన్లు వచ్చాయి. అదేవిధంగా ఈ అడ్మిషన్లలో గ్రామ పెద్దలైన వీఆర్ఏ నవోదయ గెస్ట్ లెక్చరర్ పిల్లలు,కల్వల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు షేక్ సయ్యద్ సైతం తన కుమార్తెను కల్వల ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్ చేయించారు. పాఠశాలలో భారీ సంఖ్యలో అడ్మిషన్లు పెరగడం వల్ల వారికి సంబంధించిన యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు వెంటనే అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరిని కోరగా ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి తప్పకుండా మంగళవారం ఉదయమే పుస్తకాలు పంపిస్తానని, యూనిఫార్మ్ వారం రోజుల్లో పంపిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలను ఆకర్షణీయం గా తీర్చిదిద్ది విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఉచిత యూనిఫామ్ మాత్రమే కాకుండా మరొక కలర్ ఫుల్ యూనిఫార్మ్,టై బెల్ట్ ఐడి కార్డ్ షూస్ అందించారు. అదే విధంగా వృత్తి నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ నిరంతరం విద్యార్థులను తీర్చిదిద్దుటే ధ్యేయంగా పనిచేస్తున్న పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కళ్ళెం వీరారెడ్డి తోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రమించే తీరును చూసిన తల్లిదండ్రులు ఆకర్షితులై తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం కల్వల ప్రాథమిక పాఠశాలలో చేర్పిస్తున్నారు.

## అభివృద్ధి,సంక్షేమమే బిజెపి ప్రభుత్వ ధ్యేయం.

### -రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

### - బిజెపి మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 16.దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పని చేస్తున్నదని బిజెపి మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ వెల్లడించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.బిజెపి ప్రభుత్వం 11 ఏళ్ళ పరిపాలనలో చేసిన వివిద అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దేశం అభివృద్ధిలో ముందుకెళ్తుందని తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించారని ఆయన చెప్పారు. బిజెపి ప్రభుత్వ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయలేని హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే పాలన చేస్తుందని ఆయన అన్నారు.అన్ని వర్గాల ప్రజలను బిజెపి పార్టీ సమదృష్టితో చూస్తూ అభివృద్ధి, పథకాలను అందచేస్తున్నదని ఆయన చెప్పారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఊకె రామ్మూర్తి తెలిపారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్ అడ్మిషన్ల కొరకు మండల స్థాయిలో ఎంపిక...

### మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి..



కేసముద్రం, జూన్ 16:రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలైన హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్స్ లో 4వ, తరగతిలో అడ్మిషన్ల కొరకు మండల స్థాయి సెలెక్షన్స్ లో భాగంగా కేసముద్రం మండలంలోని కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో ఈనెల 19వ తేదీన ఉదయం 10.00 గంటల నుండి పోటీలు నిర్వహించనున్నట్లు కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తెలిపారు. సోమవారం ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ...ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు 3వ తరగతి ఉత్తీర్ణత పొంది ఇప్పుడు నాలుగో తరగతి చదువుతూ ఉండాలని, వారు 01.09.2016 నుండి 31.08.2017 మధ్య జన్మించిన వారై ఉండాలని తెలిపారు.ఈ పోటీలు మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని తెలిపారు. ఇందులో పాల్గొనే విద్యార్థులు 19వ, తేదీ లోపే %స్త్రంర్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.ఱఅ% అనే %షవఎంఢవ% కి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే ఈ పోటీలకు హాజరు కావాలని ఎంఈఓ తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, జనన ధ్రువీకరణ పత్రము స్కూలు నుండి,జనన ధ్రువీకరణ పత్ర ము (ఎమ్మార్వో లేదా మున్సిపాలిటీ నుండి ), స్టడీ సర్టిఫికెట్ ప్రస్తుత పాఠశాల నుండి,మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్,ఆధార్ కార్డు (ఒరిజినల్), కమ్యూనిటీ సర్టిఫికెట్ (కులం ),ఆన్లైన్ చేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తీసుకురావాలని తెలిపారు.మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యా యులు విద్యార్థులను సిద్దం చేసి ఆ రోజు హాజరు పరచాలని ఎంఈఓ కాలేరు యాదగిరి తెలిపారు.

# తాగుబోతులకు అడ్డాగా మారిన ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్....







### ప్రహరీ గోడ లేకపోవడంతో యదేచ్ఛగా అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ...

కేసముద్రం, జూన్ 16: కేసముద్రం స్టేషన్ ప్రాథమిక పాఠశాల తాగుబోతులకు అడ్డాగా మారింది... పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో మద్యం ప్రియులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కేసముద్రం మునిసిపల్ కేంద్రంలో ఒకే ఆవరణలో మండల విద్యా వనరుల కేంద్రం,ప్రాథమిక పాఠశాల  కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి.గత సంవత్సరం ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు రైల్వే అండర్ బ్రిడ్జి కింద నుండి వచ్చిన భారీ వరద నీటి ప్రవాహానికి వీటి చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కూలి ఎమ్మార్సీ, ప్రాథమిక పాఠశాలలు నీటమునిగాయి. ఎమ్మార్సీకి వెనుక వైపు, ప్రాథమిక పాఠశాల వైపు ఉన్న ప్రహరీ గోడ పూర్తి గా కూలిపోవడంతో మండల విద్యావరుల కేంద్రానికి, ప్రాథమిక పాఠశాలకు రక్షణ కరువైంది.వరదల అనంతరం అధికారులు వచ్చి పరిస్థితులను పరిశీలించి వెళ్లినప్పటి నుండి నేటి వరకు ప్రహరీ గోడ పునర్నిర్మాణానికి నోచుకోలేదు.పాఠశాల, మండల విద్యా వనరుల కేంద్రం చుట్టూఎటువంటి రక్షణ లేకపోవడం వల్ల మందుబాబులు యదేచ్ఛగా పాఠశాల ఆవరణలోకి ప్రవేశిస్తూ వరండాలో కూర్చొని మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. సోమవారం ఉదయం పాఠశాల ఆవరణ ఖాళీ మద్యం సీసాలతో , పలిగిన గాజు పెంకులు చెత్తాచెదారం తో దర్శనమిచ్చింది. విద్యార్థులకు పగిలిన గాజు పెంకులు గుచ్చుకొని ప్రమాద బారిన పడే అవకాశం మెండుగా ఉంది. అదేవిధంగా పాఠశాల వెనుకవైపు గోడ లేకపోవడంతో పశువులు, విషపురుగులు ఆవరణలోకి వస్తుండడం తో పిల్లలకు ఏ సమయాన ఏమి జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నా రు.కాగా ప్రహరీ గోడ లేకపోవడంతో ఈ వర్షాకాలంలో సైతం వరదనీరు పాఠశాల, ఎంఆర్సీ కేంద్రంలోకి ప్రవేశించే ప్రమాదం ఉంది.ఇప్పటికైన ఉన్నతాధి కారులు స్పందించి విషయాన్ని పరిశీలించి, ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్, మండల విద్యా వనరుల కేంద్రం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణంలో మద్యం సేవించే తాగుబోతులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి




### - డీఈఓ కు వినతిపత్రం

### అందజేసిన టీఎస్ జేయూ

జనగామ టోన్.జూన్16(సూర్య):-జనగామ : జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఈ మేరకు టీ ఎస్ జే యు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ భోజయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులు చాలా వరకు పేద, మధ్య తరగతికి చెందిన వారే ఉన్నారని వివరించారు.

వారి పిల్లల చదువుల కోసం ప్రైవేటు స్కూళ్లలో ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. కాగా డీఈఓ సానుకూలంగా స్పందించి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను త్వరగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ ఉపాధ్యక్షుడు గంగిశెట్టి మహేష్ కుమార్, కోశాధికారి కొన్నె ఉపేందర్, కార్యవర్గ సభ్యులు చేల్లోజు నవీన్ కుమార్, ఓంకార్, గన్ను కార్తీక్, ఎండీ అఫ్రోజ్, ప్యాట రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమం ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖీ వీడియో కాన్ఫరెన్స్.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 16.తెలంగాణ రాష్ట్రంలో రైతు నేస్తం, ముఖ్యమంత్రితో రైతుల ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం సోమవారం బయ్యారం మండల కొత్తపేట రైతు వేదిక హాలులో బయ్యారం మండల తహశీల్దార్ సిహెచ్.నాగరాజు ఆద్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో మండల రైతులు,స్థానికులు పాల్గొన్నారు.రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్షప్రసారంలో ఆర్ఐ సాయి సందీప్,ఏఈఓ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ బొమ్మకంటి రాంబాబు గ్రామ శాఖ అధ్యక్షులు కార్పోతుల రామ్మూర్తి గారు, బోడా సాయిక్రిష్ణ, నున్నం రామయ్య చల్లా సురేష్, భూక్యా శ్రీను,రైతులుకడియాల వెంకట్రామయ్య,పెనుగొండ పుల్లయ్య,గూగుల్ తావు,బుర్ర శంకరయ్య,పోనక లక్ష్మయ్య,మాచర్ల సుక్కన్న,కామ్ శెట్టి సతీష్,కొప్పుల నాగమణి,మెట్టు బుజ్జమ్మ,అనపర్తి సుశీల,ఇస్లావత్ చిన్న, బుర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్..



కేసముద్రం,జూన్ 16: కేసముద్రం మున్సిపాలిటీ పరిధి, కేసముద్రం విలేజ్ లో ఇటీవల మృతి చెందిన గోసుల కొమరమ్మ కుటుంబ సభ్యులను సోమవారం టీపీసీసీ క్యాంపియన్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ, తెలంగాణ ఉద్యమకారుడు మధు యాష్కీ గౌడ్,ఆదివాసి గిరిజన జాతీయ నేత బెల్లయ్య నాయక్,టీపీసీసీ ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. కాగా తొలుత మృతురాలు కొమురమ్మ చిత్రపటం వద్ద నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ రాము గౌడ్, ఓబిసి మండల అధ్యక్షులు నరసయ్య సట్ల యాదయ్య ,కేసముద్రం విలేజ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెర శాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి , మేకల సురేష్, బైరు వెంకన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్నతనం నుండే చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలి

### మండల విద్యాశాఖ అధికారి రాందాస్



నెల్లికుదురు జూన్16 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు చిన్నతనం నుండేచదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలనిమండల విద్యాశాఖ అధికారిరాందాసు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ అధ్యక్షతన ఫిజికల్ డైరెక్టర్లుఆధ్వర్యంలోసమావేశం నిర్వహించారు.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ క్రీడాపాఠశాలల ఎంపిక పోటీలుజూన్ 18 న ప్రారంభం కానున్నాయని, ఆసక్తి ఉన్న విద్యార్థులుపాల్గొనాలని సూచించారు.ఈ పాఠశాలలో ఎంపిక ప్రభుత్వ పాఠశాలలో మూడవ తరగతి పూర్తయి,2016,2017 సంవత్సరాలమధ్యజన్మించి ఉండాలని అన్నారు.మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా ఎజిఎఫ్ సెక్రటరీ సత్యనారాయణ,మండల ఫిజికల్ డైరెక్టర్లు సిహెచ్ ఐలయ్య,ఎండి ఇమామ్,ప్రవీణ్,శ్రీను,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా




జనగామ టౌన్. జూన్ 16(సూర్య):-జనగామ : వీరనారి ఐలమ్మ నగర్ మూడో విడత. ఇందిరమ్మ ఇంటి నెంబర్ లేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం మహా ధర్నా సోమవారం నిర్వహించారు అనంతరం జరిగిన కార్యక్రమానికి సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మూకంతారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మూడో విడత ఇందిరమ్మ లబ్బిదారులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం2012-2013 వ సంవత్సరంలో ఇచ్చిన ఇందిరమ్మ స్థలాల్లో ఒక రూము ఒక్కొక్కరు వేసుకోగా వాటి కి నెంబర్లు వేయాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు ఇందిరమ్మ రాజ్యం అంటే పేద ప్రజలను రోడ్డు ఎక్కించి ఇబ్బందులు పెట్టడమా అని ప్రశ్నించారు కలెక్టర్ వారం రోజుల్లోగా ఇంటి నెంబర్లు వేయిస్తామని హామీ ఇచ్చారు కాబట్టి తక్షణమే మారం నిలబెట్టుకోవాలని వారు అన్నారు అలాగే అక్కడ ఉంటున్న ప్రజలకు మౌలిక వసతులు మంచినీరు కరెంటు సీసీ రోడ్డు వెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు ఎర్రి అహల్య పొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి సుంచు విజేందర్ పోతులూరి ఉపేందర్ నాయకులు రమావత్ మిత్య నాయక్ మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల అధ్యక్షులు కళ్యాణ లింగం పట్టణ కమిటీ సభ్యులు బోట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ పాముకుంట్ల చందు సుమ బాలమణి ఉపాధ్యక్షులు ఎండి గౌసియా గుండు శశిరేఖ జయ అండాలు కమల సౌందర్య నాగమణి ఆనంద్ కౌర్ కచ్చు గళ్ళ వెంకటేశు భూనాద్రి వెంకటేష్ సుధాకర్ బాలస్వామి గూడెపు మహేశ్వరి కుడుదల అంజమ్మ పాల్వాయి పద్మ తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి..

### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి..

### విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ..



కేసముద్రం, జూన్ 16: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం కల్వల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, స్కూలు యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో ప్రారంభం రోజున ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫామ్స్ సరఫరా చేయడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పరిమి నవీన్, వేద ప్రకాష్, సోమయ్య, నాగరాజు, పార్థసారథి, సురేందర్, నరసయ్య, దుర్గాప్రసాద్, విజయ కుమారి, శ్వేత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# తూతు మంత్రంగా తనిఖీలు




### - తనిఖీ సమయంలో సగానిపైగా సెట్టర్స్ క్లోజులు
### - యాక్షన్ కి కాదు
### - కేవలం స్టాక్ పరిశీలనకు మాత్రమే వచ్చా
### - ఇష్టం వచ్చింది రాసుకోండి..
### - షాపుల నిర్వాహకులు సైతం వారి ఇష్టంగా స్టేట్మెంట్.
### - ప్రశ్నించిన మిడియాతో డ్రగ్ ఇన్ స్పెక్టర్ ఉమారాణి బదులు

మరిపెడ,జూన్ 16,మేజర్ న్యూస్(సూర్య):ఇటీవల పత్రికల్లో ప్రచురితమైన మెడికల్ మాఫీయా కథనంపై సదరు శాఖ ఉన్నతాధికారులు స్పందించారు.అందులో భాగంగానే ఉన్నతాధికారుల ఆదేశాలతో సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని రెండు ఫార్మసి దుకాణాలల్లో మహబూబాబాద్ డ్రగ్ ఇన్ స్పెక్టర్ ఉమారాణి తనిఖీలు నిర్వహించారు.అయితే తనిఖీల సమయంలో మీడియా సదరు వ్యాపార సముదాయం వద్దకు వెళ్లి ప్రశ్నించగా తాను కేవలం స్టాక్ పరిశీలనకు మాత్రమే వచ్చానని,మిగత తనిఖీలకు మరో రోజు వస్తానంటూ బదులిచ్చారు.ఇటీవల పత్రికలో ప్రచురితమైన అంశాలపై ప్రశ్నించగా ఎవరికి నచ్చినట్లు వారు రాసుకోండి..షాపుల నిర్వాహకులు సైతం వారి ఇష్టంగా స్టేట్ మెంట్ ఇచ్చుకునే హక్కు వారికి ఉందని తాను కేవలం స్టాక్ ఇన్,ఔట్ రిజిస్టర్లు పరిశీలను మాత్రమే వచ్చానని తెలపటం గమనార్హం.కాగా డ్రగ్ ఇన్ స్పెక్టర్ తనిఖీలకు వచ్చిన సమయంలో దాదాపు మరిపెడ మండల కేంద్రంలోని సగానికి పైగా మెడికల్ షాపులు మూసివేసినట్లు తెలుస్తోంది.ఇన్ స్పెక్టర్ తనిఖీలకు రావటానికి సరిగ్గా ఒకరోజు ముందు నిర్వాహకులు స్థానికంగా ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవటం,మరుసటిరోజు తనిఖీలు జరగటం పలు అనుమానాలకు తావిస్తోంది.

రూరల్ షాపులో రూ. 8వేలు.. టౌన్ రూ.10వేలు..

మెడికల్ మాఫియా వ్యవహారంపై ఉన్నతాధికారులు సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది.ఏ మాత్రం అర్హతలు లేనివారు ఫార్మసి సర్టిఫికెట్ అద్దెకు తెచ్చుకుని షాపు నిర్వహిస్తున్నారని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అయితే కొంతమంది కింది స్థాయి అధికారుల నిర్లక్ష్యం అమాయక ప్రజల ప్రాణాల మీదకు వస్తోంది.మాముళ్లకు ఆశపడి పర్యవేక్షణ చేయకుండా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ క్రమంలోనే తాజాగా ఓ అధికారి రూరల్ లోని పలు మెడికల్ షాపు నిర్వాహకుల నుంచి రూ.8 వేలు, పట్టణానికి చెందిన పలు మెడికల్ షాపుల నుంచి రూ.10వేల వరకు వసూలు చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారులు ఈ తతంగంపై విచారణ జరిపి అమయాక రోగుల ప్రాణాలకు భరోసా కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ పాఠశాలాల్లో ఉచిత విద్యను అందించాలి





## టీఎస్ జె యు ఎన్యుజే ఇండియా... జిల్లా కలెక్టర్ ,డీఈఓ కు వినతి పత్రం అందజేత..

కేసముద్రం,జూన్ 16 : మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల కు ప్రయివేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించి ఉచిత విద్యను అందించాలని కోరుతూమహబూబాబాద్జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా నేతలతో కలసి సోమవారం వినతి పత్రం అందజేశారు .అనంతరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ మాట్లాడుతూ.. రేయనక పగలనక నిరంతరం వార్తల కోసం తిరుగుతూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా అందరి శ్రేయస్సు కోసం పాటుపడే జర్నలిస్టులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలు తప్పకుండా కల్పించాలని,మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు అన్ని ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యా భోధన అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు,జిల్లా విద్యా శాఖా అధికారి రవీందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.ఇటీవల తమ టీఎస్ జేయు ఎన్యుజే ఇండియా పోరాటంతో ములుగు జిల్లా కమిటీ అక్కడి జర్నలిస్టుల పిల్లలకు వందశాతం ఫీజు రాయితీ కల్పించిన విషయం గుర్తు చేస్తూ సంబంధిత కాపీ వినతిపత్రానికి జత చేశామని,జిల్లా కలెక్టర్ , జిల్లా విద్యా శాఖాధికారి సత్వరం ఈ వినతి పై సానుకూల స్పందన ప్రకటించాలని కోరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్వో రాజేంద్ర ప్రసాద్,జిల్లా టీయస్ జేయూ నేతలు పోతుగంటి సతీష్,గాండ్ల కిరణ్,జెల్లీ శ్రవణ్, మల్లారపు నగేష్ శెట్టి వెంకన్న,మిట్టగడుపుల మహేందర్,తాడూరి ఉమేష్ శర్మ,కేసముద్రం మండల అధ్యక్షులు మంద విక్రం,కందుకూరి రాజేందర్,సతీష్,జన్ను శ్రీనివాస్,గంధసిరి యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

## దేశ సుపరిపాలనకు 11 ఏండ్లు పూర్తి నరేంద్ర మోడీ నాయకత్వంలో వికసిత్భారత్, బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్,



పెద్దవంగర, జూన్ 16, (సూర్య న్యూస్)దేశంలో 11 ఏండ్ల సుపరిపాలన పూర్తయిందని జనగాం జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో వికసిత్ భారత్ అమృతకాలం, సేవ, సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 ఏండ్లు పూర్తయిన సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు కట్టొజు భాస్కరాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సంకల్ప సభకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జనగం జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని, దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలందరికీ వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు సాయిని ఝాన్సీ మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి కొయ్యడి ముఖేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్, నాయకులు జలగం ఆనంద్, వెంకన్న, ప్రసాద్, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ కు ఘన సన్మానం...



కేసముద్రం, జూన్ 16:ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న ఆర్మీ జవాన్ కు టియుడబ్ల్యూజె హెచ్ 143 యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ మండల అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జెనిగల మురళి ఆర్మీ జవాన్ ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్నాడని తెలిపారు. దాయాది దేశానికి ఇండియన్ ఆర్మీ చుక్కలు చూపించిందన్నారు.ఆపరేషన్ సింధూర్ తో ఉగ్ర స్థావరాలను పేల్చి విజయకేతనం ఎగురవేశారని కొనియాడారు. సైనికుడికి సన్మానం చేస్తే దేశానికి చేసినట్లేనని సెలవులపై వచ్చిన ఆర్మీ జవాన్ మురళికి సన్మానం చేయడం తమ ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో పాత్రికేయులు గాజుల రవి, కూన శ్రీను, రవిచంద్ర, దామోదర్, జగన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ మండల నాయకులు



పెద్దవంగర, జూన్ 16, (సూర్య న్యూస్)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఫార్ములా-ఈ కేసు విచారణ నేపథ్యంలో కేటీఆర్ కు మద్దతు తెలపడం కోసం సోమవారం పెద్ద వంగర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్యతో పాటు మండల నాయకులు హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ మండల నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరామ్ సుధీర్, వెంకటరామయ్య, కనుకుంట్ల వెంకన్న, యూత్ నాయకులు గిరిగానీ రవి, కూతురు అనుదీప్ తదితరులు ఉన్నారు.

## ముల్కనూర్ సొసైటీలో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

### నేడు పరిశీలన, రేపు ఉపసంహారణ

భీమదేవరపల్లి, జూన్ 16(మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సొసైటీలో రొటేషన్ పద్ధతిలో జరిగే సంఘ ఎన్నికలలో కీలకమైన నామినేషన్ల దాఖలు ఘట్టం సోమవారం ముగిసింది. సొసైటీలో ఐదు డైరెక్టర్ స్థానాలు ఖాళీ అవుతుండడంతో, గత నెల మే 24న ముల్కనూర్ సొసైటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇందులో భాగంగా 5 డైరెక్టర్ స్థానాలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ మేరకు సొసైటీ ప్రస్తుత అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తన వర్గంతో ర్యాలీగా వచ్చి ఎన్నికల అధికారి కె. కోదండ రాములు కి నామినేషన్ పత్రాలు అందజేశారు.11 మంది నామినేషన్ల పత్రాలను నేడు అధికారులు పరిశీలించనున్నారు. రేపు ఉపసంహరణలు, తుది జాబితా, గుర్తుల కేటాయింపు, ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్లను ప్రకటించనున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన వారిలో ప్రవీణ్ రెడ్డి తో పాటు దొంగల చిన్న వెంకట్రాజం, బొల్లంపల్లి కుమారస్వామి, కడారి



ఆదామ్, గనవేన శ్రీనివాస్, కూన కనకయ్య తదితరులు ఉన్నారు. జూన్ 27 న పోలింగ్ నిర్వహించనున్నారు.

## వీడియోకాన్ఫోరెన్స్ లో రైతులతో ముఖాముఖి నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి





నెల్లికుదురు జూన్ 16 మెజర్ న్యూస్(సూర్య) మండలంలోని మొత్తం ఐదురైతు వేదికలలో మూడు రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో అధికారులతో ముఖాముఖి నిర్వహించారు. సోమవారం మండలంలోని నెల్లికుదురురైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి షేక్ యాస్మిన్,మునిగలవీడు రైతు వేదికలోతహసిల్దార్ సిహెచ్ నరేష్,ఆలేరు రైతువేదికలో ఎంపీడీవో బాలరాజు అధ్యక్షతనమూడవ దశ లో ఏర్పాటు చేసిన యూనిట్లతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూరైతులతో వ్యవసాయ రంగంలో అవసరమైన సలహాలు సూచనలు చేయడం జరిగిందని,వానకాలం పంటలగురించి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి,ఏ ఈ ఓ లు రవి,చందన,ప్రతిభ, మణికంఠ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో ఆసక్తిగా చూస్తున్న మండల ప్రజలు



పెద్దవంగర, జూన్ 16, (సూర్య న్యూస్)రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలపై మంత్రులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరిస్తున్న సందర్భంగా మండలంలోని పెద్దవంగర,అవుతాపురం,చిట్యాల క్లస్టర్ల లోని రైతువేదికలనందు వీడియో కాన్ఫరెన్స్ లో మండలంలోని ప్రజలు పాల్గొని ఆసక్తిగా తిలకించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మార్వో మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్, ఏ ఈ ఓ లు రాజు, యశస్విని, విశ్వశాంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కౌన్సిల్ సభ్యునిగా చుంచు ఐలయ్య



భీమదేవరపల్లి, జూన్ 16(మేజర్ న్యూస్ సూర్య):ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ ఎఫ్ డబ్ల్యూ జే) జాతీయ కౌన్సిల్ సభ్యునిగా మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చుంచు ఐలయ్య నియమితులయ్యారు. ఇటీవల టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర స్థాయి సమావేశం హన్మకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో చుంచు ఐలయ్యను జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమిస్తున్నట్లు టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చుంచు ఐలయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమితులైన చుంచు ఐలయ్యకు పలువురు అభినందనలు తెలిపారు.

# వర్చువల్ విధానంలో రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..





## రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం..

కేసముద్రం, జూన్ 16: కేసముద్రం మండలంలోని మూడు క్లస్టర్ రైతు వేదికలలో రైతు నేస్తం ప్రోగ్రాం లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నేరుగా వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రంలో 1031 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ప్రారంభించారు. అదేవిధంగా వానకాలం 2025-26 సీజన్ గాను రైతు భరోసా నిధులను రాష్ట్ర మంత్రుల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు.కేసముద్రం రైతు వేదికలో మొదటి విడతగా పెనుగొండ,ఉప్పరపల్లి క్లస్టర్ రైతు వేదికలలో రెండో విడతగా నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు అందుబాటులోకి వచ్చాయని,కేసముద్రం మండలంలో ఐదు రైతు వేదికలకు గాను ఇప్పటి వరకు మూడు రైతు వేదికలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా మూడు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను రైతులకు అందుబాటు లోకి తీసుకువచ్చినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ద్వారా ప్రతి మంగళవారం ఉదయం 10.00 గంటల నుంచి 11.00 గంటల వరకు నిర్వహించే రైతు నేస్తం ప్రోగ్రాం ద్వారా రైతులకు శాస్త్రవేత్తలు సలహాలు సూచనలు, అభ్యుదయ రైతుల అనుభవాలు,వ్యవసా యంలో ఆధునిక పద్ధతుల మీద అవగాహన నేరుగా అందుతుందని మండల వ్యవసాయ అధికారి వెంకన్న తెలిపారు.సోమవారం కేసముద్రం మండలంలోని మూడు రైతు వేదికలలో జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు ఉప్పరపల్లి రైతు వేదికలో కేసముద్రం మండల తహసీల్దార్ వివేక్, అదేవిధంగా కేసముద్రం రైతు వేదికలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, పెనుగొండ రైతువేదికలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్రాంతి అధ్యక్షతన ఈకార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు, రాజేందర్, శ్రీనివాస్,లావణ్య,సాయి చరణ్, రవివర్మ, పంచాయతీ కార్య దర్శులు, కేసముద్రం మండలంలోని అభ్యుద రైతులు,నాయకులు, పాల్గొన్నారు.

# అపూర్వం..ఆత్మీయ సమ్మేళనం



భీమదేవరపల్లి, జూన్ 16(మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ముల్కనూర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో ఆదివారం కన్నుల పండువగా జరిగింది. పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ద్వారా 27 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆ విద్యా సంవత్సరం తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆట, పాటలతో ఎంతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, కిషన్ రెడ్డి, రామ్ రెడ్డి, సమ్మయ్య, కృష్ణమూర్తి, సుశీల, ఇందిరా, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సైద్ధాంతిక నిబద్ధత గల పోగుల శ్రీనివాస్ ను కోల్పోవడం పార్టీకి తీరని లోటు.



-శ్రీనివాస్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది
-కొత్తగూడెం ఎమ్మెల్యే ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కురవి,జూన్ 14, మేజర్ న్యూస్ (సూర్య ):విద్యార్థి దశ నుండే సైద్ధాంతిక నిబద్ధత గల మంచి నాయకున్ని కోల్పోవడం పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.శనివారం మండలంలోని రాజోల్ గ్రామంలో పోగుల శ్రీనివాస్ ఇంటికి వచ్చిన సాంబశివ రావు , వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పనిచేసేవాడు, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా పార్టీ కోసమే చివరికంటా పనిచేశాడు, శ్రీను పోరాటాలను కార్యకర్తలు ముందుకు తీసుకపోయి నప్పుడే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్,మండల కార్యదర్శి కరణం రాజన్న, నెల్లూరి నాగేశ్వర్ రావు, బుర్ర సమ్మయ్య తురక రమేష్,కన్నె వెంకన్న కలగూర నాగరాజు బొళ్ళు వెంకన్న, రవి, లోకేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటలో కార్యక్రమం భాగంగా ఎఫ్ఎల్ఎన్ పోస్టర్ ఆవిష్కరణ హరిజన కాలనీ ప్రధానోపాధ్యాయులు బాస్కుల అంజయ్య



దేవరుప్పుల జూన్ 16 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ డే లో భాగంగా (ప్రార్దన అసెంబ్లీలో (ఎఫ్ఎల్ఎన్) గేయం పాడించి, (ఎఫ్ఎల్ఎన్) లర్నింగ్ అవుట్ కమ్స్ పోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగింది. ఇందులో భాగంగా ఈ పాఠశాలలో అంగన్వాడి నుండి ఇద్దరు అబ్బాయిలు ఒకటవ తరగతిలో చేరారు. వారికి మొదట అక్షరాభ్యాసం చేయించి ఒకటవ తరగతికి ఘనంగా ఆహ్వానించారు. హరిజన కాలనీ ప్రధానోపాధ్యాయులు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, హరిజన కాలనీ స్కూల్ నుండి ముగ్గురు పిల్లలు పై చదువులకు 6వ తరగతి హై స్కూల్ కి వెళ్లడం జరిగింది. తదనంతరం ఇప్పటివరకు మొత్తంగా పిల్లలు ఈ సంవత్సరం ఆరుగురు పిల్లలు కొత్తగా ఈ స్కూలులో చేరటం జరిగింది. ఇంతకీ ముందు పుట్టింటి సర్వేలో ప్రతి ఇంటి ఇంటి సర్వే కొరకైతిరిగి పిల్లలను ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ ఇబ్బంది, గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఎంతో సహకరించారని, ప్రధానోపాధ్యాయుడు బాస్కుల అంజయ్య తెలిపారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు కృత్యధార బోధన జరిగిస్తూ  పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతూ, వారి చదువు పట్ల అంకిత భావంతో పనిచేయడానికి గ్రామస్తుల సహకారం ఎంతైనా అవసరం ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు శ్రీలత, మంగ, రేణుక, గ్రామ ఆరోగ్య సిబ్బంది సృజన, జెస్సిక, ఆశాలు శారద, పిల్లలు వారి తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



మహబూబాబాద్, జూన్.16మేజర్ న్యూస్ (సూర్య)21 జూన్ తేదీన11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వన్ ఎర్త్,వన్ హెల్త్ థీమ్ తో ఘనంగా నిర్వహించబడనుందని, దేశవ్యాప్తంగా లక్షల మంది ప్రజలు యోగా సాధనలో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవనశైలికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి డా.రవి రాథోడ్ అన్నారు.సోమవారం జిల్లా ఐ.డి.ఓ.సి లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ను జిల్లా వైద్యాధికారి డా.రవి రాథోడ్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ పౌరులందరు యోగా సాధనలో భాగస్వామ్యం కావాలని, దినసరి ఆచరణలో యోగా ద్వారా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ ఓకే ప్రసాద్, కె.వి.రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సిసి అనిల్ కుమార్,డిపిఓ నీలోహన, డిపిఎం ఆయుష్, శ్రవణ్ కుమార్ యోగ ఇన్స్ట్రక్టర్ కమల్,నవీన్ పాల్గొన్నారు.

# ఘనంగా బడిబాట కార్యక్రమం...






బడిబాట పై కళాబృందంచే సాంస్కృతిక ప్రదర్శన....

మహబూబాబాద్ జూన్ 16మేజర్ న్యూస్ (సూర్య)అనుదినం విద్యా ప్రమాణాల మెరుగుదలకై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిబాటా కార్యక్రమం 9వ రోజైన సోమవారం (జూన్ 16, 2025) జిల్లాలోనీ అన్ని పాఠశాలలలో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి,జిల్లా బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధికారి రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు. వారు పాఠశాలలలో నిర్వహించిన ఎన్రోల్మెంట్ డ్రైవ్,విద్యా ప్రదర్శనలు పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు.ప్రాథమిక పాఠశాలలలో నిర్వహించిన ముఖ్యమైన కార్యక్రమాలు ఉదయం 7 నుండి 9 గంటల వరకు విద్యార్థుల నమోదు కార్యక్రమం.ఎఫ్ ఎల్ ఎన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులను ఆహ్వానించే పాటలతో శక్తివంతమైన ప్రారంభం.అన్ని తరగతి గదులలో సబ్జెక్టుల వారీగా అభ్యసన ఫలితాల పోస్టర్లు,పలు రకాల వర్కింగ్ మోడల్స్ ను ప్రదర్శించటం.

ఎల్ ఓ ఎస్ ఆధారంగా తరగతి అలంకరణ

సరదా ఎస్ ఎల్ ఎన్ క్విజ్ పోటీ (పఠనం, లెక్కలు, సరళ గణితం),విద్యార్థుల నైపుణ్యాలను తల్లిదండ్రుల ఎదుట ప్రదర్శన,నేను చదవగలను, నేను లెక్కించగలను అనే గుర్తింపు, బ్యాడ్జీలు పంపిణీ.పూర్వ మాధ్యమిక పాఠశాలలలో (ఉన్నత పాఠశాలలో) నిర్వహించిన కార్యక్రమాలు ఎల్ఐపి దినోత్సవం నిర్వహించడం,విద్యార్థుల నైపుణ్యాలను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శచడం, తరగతి గదులలో అన్ని సబ్జెక్టుల ఎల్ ఓ ఎస్ ల ప్రదర్శన,ముఖ్యమైన భావనలపై విజువల్ చార్ట్‌లు,

ఎల్ఐపి కార్యక్రమం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించుట,

ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, జడ్పీహెచ్ఎస్ పాఠశాలల ఆధ్వర్యంలో కళాబృందలచే బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామంలో పలు వీధుల ద్వారా ర్యాలీని నిర్వహిస్తూ కళా బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలను, పాటలను పాడుతూ గ్రామస్తులను, పిల్లలను ప్రభుత్వబడికి పంపే విధంగా హామీ తీసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల లోని నైపుణ్యాలను వెలికి తీసేందుకు, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు విశేషంగా ఉపయోగపడింది. జిల్లా అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం పాఠశాలల వాతావరణాన్ని విద్యా ఉత్సవంగా మార్చింది.ఈ కార్యక్రమము లో క్లరికల్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ప్రధానోపాధ్యాయులు జి.ఉప్పలయ్య ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లక్ష్మి ఉపాధ్యాయులు సోహెన్ బీ, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, మల్లారెడ్డి, కళా బృందం గిద్దె రామనరసయ్య,కొలిశెట్టి సత్యనారాయణ,రవీందర్ గౌడ్, ఎల్లేష్,యుంగేందర్, గ్రామస్తులు,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను ఆపాలి...

## చలో హైదరాబాద్ మహా ధర్నాను జయప్రదం చేయండి...



మహబూబాబాద్ జూన్16మేజర్ న్యూస్ (సూర్య)అడవుల్లోని ఖనిజ నిక్షేపాలను,వనరులను కార్పొరేట్లకు కట్టబెట్ట చూసే ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో జూన్ 17న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మహబూబాబాద్ మండలం నడివాడ,రంగసాయిపేట, ముత్యాలమ్మ గుడి తండా గ్రామాలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి మావోయిస్టు పార్టీతో వెంటనే శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.జూన్ 17న హైదరాబాదులో జరిగే మహాధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పులిగిల్ల బాలమల్లు, కాడబోయిన శ్రీశైలం, కొమురెల్లి సోమిరెడ్డి, గూడూరు లక్ష్మయ్య, బిక్షం రెడ్డి, జక్క మల్సూర్, జక్కుల శ్రీనివాస్, నూర్ష దేవి రెడ్డి, వెంకన్న, ఏర్ని వెంకన్న, తాడూరి వెంకట నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అతిసారంతో జాగ్రత్త

### సీజనల్ వ్యాధులను నియంత్రించండి



దేవరప్పుల జూన్ 16 మేజర్ న్యూస్ (సూర్య):అతిసారం ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ, డాక్టర్ మనోజ్ లు అంగన్వాడి కార్యకర్తలకు ఆశా వర్కర్లకు అవగాహన కల్పించారు. సోమవారం సీజనల్ వ్యాధుల నియంత్రణపై అంగన్వాడి ఆశా కార్యకర్తలకు మాదాపురం గ్రామంలో సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని వారికి సూచించారు. అతిసారపై మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ వ్యాధి ఎలా సంక్రమిస్తుందో ప్రజలకు అవగాహన కల్పించాలని, వారు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. అతిసార ప్రబలే ప్రమాదం ఉన్న ప్రాంతాల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. అక్కడ తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆస్పత్రులకు వచ్చే కేసుల వివరాలు తీసుకుని, ఆ ప్రాంతాలకు వెళ్లాలని, వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, మంచినీటి ట్యాంకులను ఎప్పటికపుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. అంగనవాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పరిశుభ్రతను విధిగా పాటించాలని అవగాహన కల్పించాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగేలా అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అతిసార, విష జ్వరాల గురించి ప్రజలకు అవగాహన పెంచుతూ, వారు అప్రమత్తంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని, వ్యాధులు ప్రబలకుండా నియంత్రించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సంపూర్ణ ఏఎన్ఎం వసంత ఏడబ్ల్యూటీ అంజమ్మ సులోచన ఆశ వర్కర్లు జ్యోతి పుష్ప ఐదు సంవత్సరాల్లో పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# "కటాక్ష పూర్ చెరువు లో మట్టి అక్రమ తవ్వకాలు".



## ఇష్టానుసారంగా రాత్రిపూట తవ్వకాలు

### చోద్యం చూస్తున్న ఐబీ అధికారులు

### అడ్డుకున్న గ్రామస్తులు

ఆత్మకూరు జూన్ 16 ,మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ పెద్ద చెరువు లో మట్టి తవ్వకాలు రాత్రిపూట ఇష్టానుసారంగా ఏదేచ్ఛగా కొనసాగుతుంది. చెరువులు కుంటలు పరిరక్షించాల్సిన ఐబీ అధికారులు చెరువు కుంటలలో దొంగలు పడి మట్టి దోచుకుంటుంటే నిమ్మకు నిరత్తినట్టు చోద్యం చూస్తున్న అధికారులు. ఆదివారం రాత్రి కటాక్ష పూర్ పెద్ద చెరువులో ఓ బడా కంపెనీ వారు ఎలాంటి అనుమతులు లేకుండా భారీ యంత్రాలతో టిప్పర్ల తో అక్రమంగా మట్టిని తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. అర్ధరాత్రి చెరువులో మట్టితవ్వడం ఏంటని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు అరికట్టాలి –అర్షం రాంకి.**

ఆత్మకూరు మండలంలోని ప్రతి చెరువులో కుంటలలో రోజురోజుకు అక్రమ మట్టి తవ్వకాలు పెరిగిపోతున్నాయని కుల వివక్ష పోరాట సమితి మండల అధ్యక్షులు అర్షం రాంకి ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులను కుంటలను రక్షించాల్సిన ఐబీ అధికారులు అక్రమ మట్టి తవ్వకాలకు వత్తాసు పలుకుతూ పలువురు రైతులు ఫిర్యాదు చేసిన నూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మండలంలో చర్చనీయాంశమైంది. మండలంలోని లింగమడుగు పల్లి, బ్రాహ్మణపల్లి చెరువుకుంటలలో అక్రమ మట్టి తవ్వకాలు మరువక ముందే. మండలంలోని కటాక్ష పూర్ పెద్ద చెరువు లో ఆదివారం అర్ధరాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా భారీ యంత్రాలతో అక్రమ మట్టి తవ్వకాలు జరిగాయి. ఇలా మండలంలో చెరువులో ,కుంటలో అక్రమ మట్టి తవ్వకాల్లో ఐబీ అధికారులకు వాట ఉందని అందుకే వారు,కిమ్మన కుండా ఉంటున్నారని అర్షం రాంకి ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై దృష్టి సారించి నిందితులపై, అక్రమ తవ్వకాలకు సహకరిస్తున్న ఐబీ అధికారులపై తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**అర్షం రాంకి**

**కులవివక్ష పోరాట సమితి మండల అధ్యక్షులు ఆత్మకూర్.**

**ఐబీ అధికారులపై చర్యలు తీసుకోవాలి – నీల రవీందర్ .**

మండలంలోని ఆయా గ్రామాల్లో చెరువులలో కుంటల్లో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతుండటం ఐబీ అధికారుల విధుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్ ఆరోపించారు. ఆదివారం అర్ధరాత్రి కటాక్ష పూర్ చెరువులో అనుమతులు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు జరగడం ఏంటాని ప్రశ్నించారు. అక్రమ మట్టి తవ్వకాల్లో వంతు పాడుతున్న ఐబీ అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబాలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పరామర్శ





ఆత్మకూరు జూన్ 16 మేజర్ న్యూస్ (సూర్య):సోమవారం రోజు ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షులు నానమ్మ మాదిరెడ్డి యశోద ఇటీవల అనారోగ్యంతో మరణించగా మరియు మల్కపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు సర్వు వెంకటయ్య మరణించగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేసిన బిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల కార్యదర్శి వజ్ర రవికుమార్,బూత్ అధ్యక్షులు మాదిరెడ్డి సురేందర్, అల్లె మహేందర్ ,గోనె రాజకుమార్, వేముల సాయి రెడ్డి, ముద్దేర గోపాల్ ,కందికొండ ప్రవీణ్, మామిడిపల్లి పోచయ్య, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఏఎస్ఐ వెంకన్న కి ఘన సన్మానం



కురవి, జూన్ 16,మేజర్ న్యూస్ (సూర్య)కురవి మండల కేంద్రంలో బొడ్రాయి మూడవ సంవత్సరం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వేడుకల్లో కురవి ఏఎస్ఐ గుండె పాక వెంకన్న బందోబస్తు నిర్వహించారు.బందోబస్తు డ్యూటీ లో భాగంగా బొడ్రాయి వద్ద పూజారులు సోమవారం కురవి ఏఎస్ఐ గుండె పాక వెంకన్న ను పూజారులు ఘనంగా సన్మానించారు.

# రైతులందరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది







## ప్రభుత్వం పంట సాగు చేసే సమయానికి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## గత బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలకులు10 సంవత్సరాలలో చేయలేని రుణమాఫీ ఒక సంవత్సరంలో చేసి చూపించాం

## ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 16, మేజర్ న్యూస్ (సూర్య):సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని స్థానిక రైతులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సరంలోపే దాదాపు 78 వేల కోట్లు రైతుల సంక్షేమానికి ఖర్చు చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతాంగం సుభిక్షంగా ఉండేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని పథకాలను ఇప్పటికే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసి వివిధ రాష్ట్రాలకు దశ దిశ చూపించింది అన్నారు. రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, అన్ని రకాల పంటలను మద్దతు ధరకు కొనుగోలు, సబ్సిడీపై సూక్ష్మ సేంద్రియ పరికరాల సరఫరా చూస్తున్నామన్నారు. ప్రభుత్వం పంట సాగు చేసే సమయానికి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఆత్మకూరు మండలంలోని రైతులకు 11201 మంది రైతులకు 10కోట్ల12 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రైతు బీమా పథకం ద్వారా 44 మంది రైతులకు 2కోట్ల 20 లక్షలు పంపిణీ చేశామన్నారు.అలాగే దేశ చరిత్రలో 2 లక్షల లోపు రుణమాఫీ చేసి చారిత్రక నిర్మాణాన్ని సృష్టించామని అన్నారు. రైతు రుణమాఫీ ద్వారా సంగెం మండలంలోని 4799మంది లబ్ధిదారులకు 23కోట్ల77లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు.సన్న వడ్లకు రూ 500 బోనస్ ద్వారా 837 మంది రైతులకు 137.83 లక్షల రూ,అలాగే సబ్సిడీ ద్వారా జీలుగ విత్తనాలను పంపిణీ చేశామన్నారు.వ్యవసాయ రైతుల యొక్క ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రైతు భరోసా పథకానికి నిధులు విడుదల చేసిన సందర్భంగా పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, పరకాల ఆర్డీఓ నారాయణ, మండల తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి ఎంపీడీవో ఎం శ్రీనివాసరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల ఏవో యాదగిరి, ఎంపీఓ విమల, ఎంపీడీవో సిబ్బంది, ఎంఆర్ఓ సిబ్బంది ,ఏవో సిబ్బంది కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ ,డైరెక్టర్లు కంచ సతీష్ ,బూర రాజేందర్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు ,బరుపట్ల కిరీటి, మాజీ ఎంపిటిసిలు అర్షం వరుణ్ గాంధీ ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి ,మండల మైనార్టీ సెల్ చిరు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి ప్రతాపరెడ్డి ,కమలాకర్, మార్త కేదారి ,వడ్డేపల్లి ప్రసాద్ ,మండల సమన్వయ కమిటీ సభ్యులు ఎనక తల రవీందర్, ముద్ధం సాంబయ్య, బోరింగ్ స్వామి అల్వాల రవి, సంజీవ, మోరే నరేష్, మంత్రి రవీందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు,

# మధుయాష్కిని మర్యాదపూర్వకంగా కలిసిన ముంజాల రాజేందర్ గౌడ్



మహబూబాబాద్ జూన్16మేజర్ న్యూస్ (సూర్య)కురవి లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి దర్శనం కోసం వచ్చిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ఉద్యమ నేత మధు యాస్కి గౌడ్, ట్రైక చైర్మన్ బెల్లయ్య నాయక్ లను మహాత్మా జోతి బా పూలె నేషనల్ అవార్డు గ్రహీత, సామాజిక వేత్త,గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు,బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి,ముంజాల రాజేందర్ గౌడ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు పేరామాండ్ల గుట్టయ్య గౌడ్, ఓబీసీ రాష్ట్ర చైర్మన్ మేకల వీరన్న యాదవ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు





ఆత్మకూరు జూన్ 16 మేజర్ న్యూస్ (సూర్య):సోమవారం రోజు ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ గ్రామానికి చెందిన మేక బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మరియు మల్కపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు సర్వు వెంకటయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి పరకాల కంటెస్టడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళిప్రసాద్ రావుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి ,బిజెవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, భూత్ అధ్యక్షులు అల్లె మహేందర్ ,సునీల్ రెడ్డి, రేమిడి కార్తీక్ ,బలబద్ర సాయిరాం, కోరుకొప్పుల ప్రశాంత్ ,జిల్లెల్ల రజనీకాంత్ సురేష్, మామిడిపల్లి పోచయ్య, బండి శ్రావణ్ కుమార్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు